నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 30-8-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:27 సంచిక:24 పేజీలు: 4 వెల: రూ.1/-

ఆర్థికంగా గ్రామాలు ఎదిగితేనే స్వావలంబన

అందరికీ ఆహారంతో పాటు ఆర్థిక ఎదుగుదుల ముఖ్యం
వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రారంభంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): వ్యవసాయంలో స్వావలంబన అంటే ఎవరికివారు తమకు సరిపడా ఆహారాన్ని పండించడం మాత్రమే కాదనీ... గ్రామమంతా ఆర్థికంగా ఎదగడమే నిజమైన స్వావలంబన అని ప్రధాని నరేంద్రమోదీ అభివర్ణించారు. పాఠశాల స్థాయిల నుంచే వ్యవసాయ విద్య, దానికి సంబంధించిన ప్రత్యక్ష అనుభవం అందించాల్సిన అవసరం ఉందనీ.. దీనికి సంబంధించి గ్రామీణ స్థాయిలో ఓ సబ్జెక్టును ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీ నగరంలో నిర్మించిన రాణి లక్ష్మీభాయి కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన భవనాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. వ్యవసాయంలో పరిశోధనలతో పాటు రైతులకు తోడ్పాటు అందించేలా మౌలిక విద్యా సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. వర్చువల్‌గా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు కేంద్ర వ్యవసాయం మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ పలువురు విద్యార్థులతో ముచ్చటించారు. డ్రోన్ టెక్నాలజీ కావచ్చు... ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీ కావచ్చు... అధునిక వ్యవసాయ సాధనాలు, మీలాంటి యువ శాస్త్రవేత్తలు, పరిశోధకులు దేశంలోని వ్యవ సాయ రంగం కోసం మరింత ఉపయోగపడేలా పనిచేస్తూనే ఉండాలి...' అని ప్రధాని పిలుపునిచ్చారు. ఆరేళ్ల క్రితం కేవలం ఒకేఒక కేంద్రీయ వ్యవసాయ యూనివర్సిటీ ఉండేదనీ.. కానీ ఇప్పుడు మూడు యూనివర్సిటీలు వచ్చాయని ఆయన గుర్తుచేశారు.

కరోనా సోకిన జర్నలిస్టులకు అండగా నిలిచాం

ప్రకాశ్ సంతాపసభలో మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం

హైదరాబాద్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ఆరు వందలపైచిలుకు జర్నలిస్టు లకు కరోనా వచ్చిందని, ప్రతి ఒక్కరికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించామని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. రూ.34 కోట్ల జర్నలిస్టుల నిధి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వెల్లడించారు. టీవీజీఏ అధ్యక్షుడు పోలంకి ప్రకాశ్ మృతికి సంతాపంగా ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జర్నలిస్టుల కుటుంబాలకు రూ.3 వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల ఘోరం కీలకపాత్ర పోషించిందన్నారు. ఉద్యమంలో టీ న్యూస్ చానల్‌ది ప్రధానపాత్ర అని, అందులో ప్రకాశ్ ఉన్నారని చెప్పారు. వీడియో జర్నలిస్ట్ సంఘం స్థాపనకు పనిచేసినవారిలో ప్రకాశ్ కూడా ఉన్నారని తెలిపారు. ఆయన కుటుంబానికి మీడియా అకాడమీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్, టీన్యూస్ ఇన్‌పుట్ ఎడిటర్ పీవీ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ సూరజ్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

ధైర్యంగా ఉంటే కరోనాను జయించవచ్చు

ముందు జాగ్రత్తలే మన ఆయుధం
తొలినాళ్ల పరిస్థితులను అధిగమించాం
-పునరుద్ఘాటించిన మంత్రి ఈటెల రాజేందర్

హైదరాబాద్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): కరోనాకు ధైర్యమే మొదటి మందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ పునరుద్ఘాటించారు. కరోనాకు ఇపస్పటికైతే మందు లేకున్నా జాగ్రత్తలు తీసుకుంటూ ధైర్యంగా ఉండాలన్నారు. దీంతో మనం దానిని జయించవచ్చన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హోలిస్టిక్ హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొవిడ్ రోగులకు చికిత్సలందించేందుకు ప్రభుత్వానికి ఉచితంగా వంద ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు అందించింది. కార్యక్రమానికి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్, సైబరాబాద్ సీపీ సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ కరోనా మహామ్మారిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, చర్యలు తీసుకుంటుందన్నారు. దవాఖానలో బెడ్లతో పాటు అవసరమైన ఆక్సిజన్ అందుబాటులో ఉంచామన్నారు. కరోనా నియంత్రణలో తొలినాళ్లకు ఇప్పటికీ అనేక చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రకృతి కన్నెర్ర చేస్తే ఎలా విలవిల లాడుతామో మరోసారి ఈ తరం చవిచూసిందన్నారు. ప్రకృతిని నమ్ముకొని, అల్లుకొని కోటానుకోట్ల జీవులు జీవిస్తున్నాయని, దానికి విరుద్ధంగా వెళ్లేది ఒకే ఒకజీవి మనిషి అన్నారు. అందుకే ఆ మనిషిని జాగ్రత్తగా ఉండమని కరోనా హెచ్చరిక చేసినట్లుగా భావిస్తున్నానన్నారు. చరిత్రలో కరోనా కంటే ఎక్కువ మరణాల రేటు ఉన్న వైరస్‌లు వచ్చాయని తెలిపారు. కానీ వాటికి గురించి ఎక్కువ చర్చ జరుగలేదన్నారు. సార్స్ వంద మందికి సోకితే ఎక్కువ మొత్తంలో చనిపోయే అవకాశం ఉందని, మెర్స్ (మిడిల్ ఈస్ట్ రెస్పెటరీ సిండ్రోమ్), ఎబోలా సోకితే కరోనా కంటే ఎక్కువ సంఖ్యలో మరణాలు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. కరోనా వైరస్ ప్రబలిన తొలినాళ్లలో ప్రపంచవ్యాప్తంగా ఒకటే చర్చ జరిగిందని.. పది రోజుల్లో వెయ్యి పడకల హాస్పిటల్ నిర్మించే టెక్నాలజీ, కమిట్‌మెంట్ ఉన్న దేశం చైనా కావడంతో వైరస్‌ను కట్టడి చేసిందన్నారని, 130 కోట్ల జనాభా ఉన్న దేశంలో వైరస్ ప్రబలితే కట్టడి సాధ్యం కాదని, శవాలు గుట్టలే ఉంటాయన్నారని గుర్తు చేశారు. దేశంలో ప్రస్తుతం మరణాల రేటు తక్కువగా, ఉందని ఎక్కువ సంఖ్యలో రోగులు కోలుకుంటున్నారన్నారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో బాధితులను వెలివేయకుండా వారికి మేమున్నామంటూ ధైర్యం ఇవ్వాలని, తద్వారా తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. గతంలో పలు విషాదకర ఘటనలు జరిగాయని, ప్రస్తుతం రాష్ట్రంలో అపార్ట్‌వెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో స్థానికంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తుండడంతో దవాఖానల్లో బెడ్లు ఖాళీగా ఉంటున్నాయ న్నారు. కరోనా కట్టడికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి ఈటల స్పష్టం చేశారు. అలాగే పోలీసుశాఖతో కరోనా కట్టడిలో కృషి చేస్తుందని కొనియా డారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కాన్సన్‌ట్రేటర్లు అందించిన హోలిస్టిక్ హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు.

మత్స్యకారుల సంక్షేమానికి వేయికోట్లు

కులవృత్తులను ప్రోత్సహిస్తున్న సిఎం కెసిఆర్
చెరువుల్లో చేపపిల్లలను వదిలిన మంత్రి సబిత

రంగారెడ్డి,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): మృత్సకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. వారికి అన్నివిధాలుగా అండగా ఉండేందుకు సిఎం కెసిఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఇందులో భాగంగా ఉచితంగా చేపపిల్లను వదులుతున్నామని అన్నారు. కందుకూరు మండలం కొత్తగూడ సున్నం చెరువు, జైత్వారం, పులిమామిడి గ్రామ చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. కుల వృత్తులను ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 52 కోట్ల నిధులతో సబ్సిడీపై 82 కోట్ల చేప పిల్లలు చెరువులు, జలాశయాల్లో వదులుతున్నామని మంత్రి

వెల్లడించారు. చేప పిల్లల నాణ్యతా, పరిమాణం, లెక్కింపులో తేడా లేకుండా వీడియో తీస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడ చెరువు సొసైటీ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీపై వాహనాలను అందిస్తామని చెప్పారు. గతేడాది సున్నం చెరువు ద్వారా రూ. 2 లక్షల ఆదాయం రావటంపై ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది చేప పిల్లల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జార్ఖండ్‌లో సెప్టెంబర్ 30 వరకు లాక్‌డౌన్

రాంచీ,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో సెప్టెంబర్ 30 వరకు లాక్‌డౌన్ పొడిగించాలని జార్ఖండ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఈ విషయాన్ని ప్రకటించారు. ప్రజలంతా లాక్‌డౌన్ నియమాలను పాటించాలని, మాస్కులు ధరించాలని హేమంత్ సోరెన్ విజ్ఞప్తి చేశారు. జార్ఖండ్‌లో కరోనా కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. రాష్ట్రంలో మొత్తం 34,676 కరోనా కేసులు నమోదయ్యాయి. 378 మంది మృతిచెందారు. రాష్ట్రంలో 10,799 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇప్పటివరకు 23,499 మంది చికిత్స తర్వాత కోలుకున్నారు. స్వయంగా సిఎం హెమంత్ తండ్రి శిబుసోరెన్ కరోనా బారిన పడ్డారు. మరోవైపు హర్యానా ప్రభుత్వం వారాంతపు లాక్‌డౌన్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది.

ఉన్నత సమాజ నిర్మాణానికి భాషా సంస్కృతులే పునాది: వెంకయ్య

న్యూఢిల్లీ ఆగష్టు 29: ఉన్నతమైన సమాజ నిర్మాణం కోసం భాష, సంస్కృతులే చక్కని పునాది వేస్తాయని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి, తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని దక్షిణాఫ్రికా తెలుగు సమాఖ్య నిర్వహించిన 'మన భాష ? మన సమాజం ? మన సంస్కృతి' అంతర్జాల సదస్సును ప్రారంభించిన అనంతరం వెంకయ్య ప్రసంగించారు. మాతృభాష దినోత్సవమంటే నిజమైన స్వాభిమాన దినోత్సవమని పేర్కొన్న ఉపరాష్ట్రపతి.. విదేశాల్లో ఉంటూ మాతృభాష కోసం తపిస్తున్న ప్రవాస తెలుగు ప్రజలకు, అలాగే ఈ కార్యక్రమ ఏర్పాటుకు చొరవ తీసుకున్న, పాల్గొన వారందరికీ అభినందనలు తెలుపుతున్నా అన్నారు.

ప్రజలకు అర్థం కాని భాషలో ఉన్న విజ్ఞానం సమాజానికి మేలు చేయదని గిడుగు భావించారని.. పుస్తకాల్లోనూ సులభమైన తెలుగును వాడాలని ఉద్యమించడం వల్లనే తెలుగు భాష దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుతున్నదని చెప్పారు. కొద్దిమందికే పరిమితమైన విద్య గిడుగు వారి ఉద్యమం కారణంగా అందరికీ చేరువైందని, పండితులకే పరిమితమనుకున్న సాహిత్య సృష్టి, సృజనాత్మకత ప్రజలందరి పరమయ్యాయని, మాతృభాషను కాపాడుకోవడమే ఆ మహనీయుకి అందించే నిజమైన నివాళి అని తెలిపారు.

అన్ని శాస్త్రాలను వారి వారి భాషల్లో చదువుకుంటున్న ఫ్రాన్స్, జర్మనీ, స్వీడన్, రష్యా, జపాన్, చైనా, ఇటలీ, బ్రెజిల్ తదితర దేశాలు అభివృద్ధి చెందిన ఆంగ్లదేశాలతో పోటీ పడుతున్నాయని, ఆయా దేశాల ఒరవడి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. స్థానిక భాషల మీద ఆయా ప్రాంతాల విశ్వవిద్యాలయాల్లో అధ్యయనాలు జరగాల్సిన అవసరం ఉందని సూచించిన ఉపరాష్ట్రపతి, నూతన జాతీయ విద్యావిధానం - 2020 సమగ్ర వికాసానికి ప్రాధాన్యమిస్తూ, భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తూ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా ఉందని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ శాసన సభ్యులు డాక్టర్ రమేష్ చెన్నమనేని, తెలంగాణ జాగృతి సంస్థాపక అధ్యక్షురాలు కవిత కల్వకుంట్ల, దక్షిణాఫ్రికా తెలుగు సమాఖ్య అధ్యక్షుడు విక్రమ్ పెట్లూరు, జర్మనీలోని హైడల్‌బర్గ్ విశ్వవిద్యాలయ భాష, సాంకేతిక అంశాల శాస్త్రవేత్త గణేష్ తొట్టెంపూడి సహా వివిధ విశ్వవిద్యాలయాల సంచాలకులు, తానా, ఫ్రాన్స్ తెలుగు అసోసియేషన్, న్యూజిలాండ్ తెలుగు అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ కాన్ బెర్రా ? ఆస్ట్రేలియా, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ జర్మనీ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్కాట్లాండ్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సిడ్నీ ? ఆస్ట్రేలియా, తెలుగు కళా ప్రవంతి ? అబుదాబి, కలోన్ తెలుగు వేదిక ? జర్మనీ, ది హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య, శ్రీ సాంస్కృతిక కళాసారథి, సింగపూర్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడా అవార్డులకు భారీగా ప్రైజ్ మనీ పెంపు

-కేంద్ర క్రీడా శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): ఇతర రంగాల వారితో సమానంగా క్రీడాకారులు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో కేంద్రం జాతీయ క్రీడా అవార్డుల కింద ఇచ్చే ప్రైజ్ మనీని కేంద్రం భారీగా పెంచింది. జాతీయ క్రీడా అవార్డులకు చెందిన మొత్తం ఏడు కేటగిరీల్లో నాలుగింటికి ఈ పెంపు వర్తించనుంది. ఈ మేరకు క్రీడా శాఖ మంత్రి కిరణ్ రిజిజూ శనివారం నాడు ప్రకటించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు. తాజా ఉత్తర్వుల ప్రకారం.. రాజీవ్ గాంధీ ఖేల్ రత్న పొందిన వారు ఇకపై రూ. 25 లక్షలు పొందనున్నారు. గతంలో ఈ రివార్డు కేవలం రూ. 7.5 లక్షలు మాత్రమే ఉండేది. అదే విధంగా అర్జున్ అవార్డు కింద ఇచ్చే ప్రైజ్ మనీని 5 లక్షల నుంచి రూ. 15 లక్షలకు పెరిగింది. ద్రోణాచార్య అవార్డు జీవితకాలం ప్రైజ్‌మనీ రూ. 5 లక్షల నుంచి రూ. 15 లక్షలు, ద్రోణాచార్యఅవార్డు(రెగ్యులర్) కింద అందే అందే మొత్తం రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెరిగింది. ధ్యాన్ చంద్ అవార్డు కింద ఇచ్చే మొత్తం కూడా రెట్టింపై రూ. 10 లక్షలకు చేరుకుంది. మార్పులన్నీ ఈ ఏడాది నుంచే అమల్లోకి వస్తాయని కేంద్ర మంత్రి తెలిపారు. క్రీడా అవార్డులకు సంబంధించి ప్రైజ్ మనీపై 2008లో చివరి సారిగా సమీక్ష జరిగింది. 'వాస్తవానికి ఈ మొత్తాన్ని పదేళ్ల కోసారి రివైజ్ చేయాలి. ఇతర రంగాలకు చెందిన నిపుణులకు అందే మొత్తాల్లో పెరుగుదల ఉన్నప్పుడు క్రీడాకారులకూ ఇది ఎందుకు వర్తించకూడదు' అని మంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

కీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

-కేబినేట్ సబ్‌కమిటీ వేసిన సిఎం: శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్,ఆగస్ట్29 (ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడాపాలసీ కోసం క్యాబినెట్ సబ్ కమిటీ వేశారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం హాకీ స్టేడియంలో నిర్వహించగా.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై మాట్లాడారు. క్రీడాకారులందరికీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ధ్యాన్ చంద్ మామూలు స్థాయి నుంచి ఒలింపిక్స్ లో బంగారు పథకాలు సాధించాడు. సామాన్యుడు పట్టుదలతో ఆడితే ఏదైనా సాధిస్తాడు అనడానికి ఉదాహరణ ధ్యాన్ చంద్ అని అన్నారు. ధ్యాన్ చంద్ చరిత్ర ప్రతి క్రీడాకారుడు తెలుసుకునేందుకు ఆయన పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంతో పాటు వ్యాయామం అవసరం. తెలంగాణలో క్రీడలకు పెద్దపీట వేశామని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 45 స్టేడియంలను పూర్తి చేసాం, మరో 50స్టేడియంలు నిర్మించాలని నిర్ణయించాం. ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2శాతం రిజర్వేషన్ కల్పించాం. క్రీడాపాలసీ కోసం ముఖ్యమంత్రి క్యాబినెట్ సబ్ కమిటీ వేశారు. దేశంలో లేని క్రీడా పాలసీని తీసుకువస్తాం. ఒక క్రీడాకారుడు ఒలింపిక్స్ లో పతకాలు సాధిస్తే దేశానికి గొప్ప పేరు వస్తుంది. ప్రతి వ్యక్తి ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలి అని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాష్ట్రంలో క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా తొలిసారిగా వర్చువల్ విధానంలో క్రీడాకారులకు పురస్కారాలు ప్రదానం చేశారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో వర్చువల్ విధానంలో పలు క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ ఏడాది జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా కేంద్రం 74 మందికి అవార్డులను ప్రకటించింది.

వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

జనగామ,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ):వసూళ్లకు పాల్పడితే ఇంటికి పంపిస్తానని జేసీ అన్నారు. రైతు బంధు, ఇతర పనులకు రెవెన్యూ సిబ్బంది వసూళ్లకు పాల్పడితే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక కార్యక్రమాల్లో ముందుండి పనిచేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో స్వచ్ఛందంగా పనులు జరిగేలా చూడాలన్నారు. ర గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.

ఢిల్లీలో టిఆర్ఎస్ భవనానికి స్థలం కేటాయింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): ఢిల్లీలో టీఆర్ఎస్ భవన్ నిర్మాణానికి కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దీని కోసం కేంద్రం వసంత్ విహార్ ఏరియాలో వెయ్యి గజాల స్థలం కేటాయించింది. స్థలానికి గజం రూ.50 వేల చొప్పున మొత్తం రూ.5 కోట్లు ఖర్చయినట్లు టీఆర్ఎస్ నేతలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సీఎం కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి స్థలాన్ని పరిశీలించే అవకాశం ఉందని తెలిసింది. ఆ తర్వాత పార్టీ ఆఫీసు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు . హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ తరహాలో ఢిల్లీలోనూ పార్టీ ఆఫీసు నిర్మించే ఆలోచనలో కేసీఆర్ ఉన్నట్టు ఓ సీనియర్ లీడర్ చెప్పారు. ఇందు కోసం దాదాపు రూ.50 కోట్లు ఖర్చవుతు ందని అంచనా వేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

లవ్ జీహాద్ కట్టడి కోసం ప్రణాళిక

-ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్

లక్నో,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): లవ్ జీహాద్ కట్టడి కోసం ప్రణాళికను సిద్ధం చేయాలంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. లవ్ జీహాద్‌కు సంబంధించి పలు ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ఆయన ఈ మేరకు సూచించారని పోలీసులు ఉన్నతాధికారులు తెలిపారు. కాన్‌పూర్, మీరట్ ప్రాంతాలలో కొందరు యువతులకు బలవంతంగా మతమార్పిడి చేసి వివాహం జరిపించారంటూ ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తాయి. తాజాగా జరిగిన లఖీంపూర్ ఖేదీ ఉదంతంలో తగిన ఆధారాలు కూడా ఉన్నట్టు పోలీసులు వ్యాఖ్యానిస్తున్నారు. 'రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఇటువంటి పలు ఘటనలు వెలుగు చూస్తున్నాయి. కాబట్టే ఇటువంటి ఘటనలు అరికట్టేందుకు ఓ ప్రణాళిక రచించాలంటూ యోగీ హోం శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు' అని సీఎం మీడియా సలహాదారు మృత్యుంజయ్ కుమార్ తెలిపారు. ఇందుకోసం కొత్త చట్టం అవసరం ఏర్పడుతుందా అనే విషయాన్ని కూడా పరిశీలించాలని సీఎం కోరినట్టు ఆయన తెలిపారు.

కెకెను మోసం చేసిన కేసులో మరో ట్విస్ట్

ఎంపి అరవింద్‌ను కూడా బురిడీ కొట్టించిన కేటుగాడు

హైదరాబాద్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): ఎంపీ కేకేకు ఫోన్ చేసి కేటీఆర్ పేరు వాడుకుని మోసం చేసిన యువకుడి కేసులో మరో ట్విస్ట్ వెలుగు చూసింది. ఎంపీ అరవింద్‌ను సైతం ఈ సైబర్ నేరగాడు బురిడీ కొట్టించినట్టు తెలుస్తోంది. కేంద్ర పథకం అంటూ నమ్మించడంతో 12 మంది దగ్గర తన పీఏ సాయంతో ఎంపీ అరవింద్ డబ్బులు వసూలు చేయించినట్టు సమాచారం. తిరిగి అది మోసం అని తెలియడంతో ఎంపీ అరవింద్ డబ్బు తిరిగి ఇచ్చేశాడు. ఈ ఘటనపై అరవింద్ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ఇదే తరహాలో మోసపోయిన కేకే సైబర్ కేటుగాలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేకే కేసులో మహేష్, సంజీవ్ అనే యువకులు పోలీసుల ముందు లొంగిపోయారు.

కరోనా భయంతో వ్యక్తి ఆత్మహత్య

లక్నో,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): ఒకసారి కరోనా వస్తే దాని నుంచి కోలుకోవడం గగనం అనే వార్తలు ఇంతకుముందు వినిపించేవి. ఇప్పుడు పరిస్థితి అలా లేదు. కరోనా పాజిటివ్ వచ్చినా ట్రీట్‌మెంట్ తీసుకున్నాక నెగటివ్ వస్తుంది. కాబట్టి ఇప్పుడు కరోనా అంటే అంతగా భయపడాల్సిన పనిలేదు. కానీ కొందరు మాత్రం ఈ విషయానికి భయపడి హాస్పిటల్‌లోనే ప్రాణాలు తీసుకుంటున్నారు. కోవిడ్-19తో తీర్దాంకర్ మహావీర్ మెడికల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో 42 ఏండ్ల రాజేష్ కరోనా ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నాడు. మరి ఏమయిందో ఏమో అతను హాస్పిటల్ 6వ అంతస్తు మీద నుంచి దూకి చనిపోయాడు. అతను గ్రామీణ్ బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని మోర్దాబాద్‌లో చోటు చేసుకున్నది. అతని మరణానికి గల కారణాలు తెలుసుకునే పనిలో పోలీసులు ఉన్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

చరిత్రలో నేటినిజం

కం॥ కర్దమము ను గడగ,ప్రజల
దుర్దశ లాలకించ,నరుల దును మూడంగన్
"సర్దారు వలకుం సింగు"ను
నిర్దేష్టగ జగతి గాలుచు నిల్మము డనుచున్॥

(ఆగష్టు 30 సర్దారు హుకుంసింగ్ జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210

కరోనా సంక్షోభం లక్ష్యంగా చర్చలు సాగాలి

నేటినిజం
ఆదివారం 30-8-2020

వానాకాలం పార్లమెంట్ సమావేశాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. కరోనా కష్టాల్లో వచ్చేనెలలో సమావేశాలు జరుగనున్నాయి. అప్పటి వరకు కరోనాకు వ్యాక్సిన్ వస్తుందన్న నమ్మకం లేదు. కరోనా వ్యాక్సిన్ కోసం ప్రయోగాలు జరుగుతున్న వేళ పార్లమెంటులో ఈసారి విపక్షాలు బాధ్యతగా మెలగాల్సి ఉంది. కరోనా సంక్షోభంతో దేశం యావత్తూ తీరని సంక్షోభంలో కూరుకుని పోయింది. అన్నిరంగాలు అతలాకుతలం అయ్యాయి. ప్రజలు ప్రాణాలకు తెగించి బతుకీడుస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆత్మనిర్భరభారత్ ప్రజలకు చేరడం లేదు. బ్యాంకులు యధావిధిగా వడ్డీలు, వడ్డింపులు చేస్తున్నాయి. విద్యారంగం కుదేలయ్యింది. చిన్నాచితక వ్యాపారాలు చితికి పోయాయి. ఈ దశలో జరగబోతున్న సమావేశాలు ప్రత్యేకమైనవి గా గుర్తించాలి. అలాగే కలసికట్టుగా సమస్యలను చర్చించే బాధ్యతను భుజాన వేసుకోవాలి. సంఖ్యాపరంగా తక్కువగా ఉన్నా ప్రజల పక్షాన సమస్యలను ప్రస్తావించే ప్రయత్నం చేయడంలో విపక్షాలు కసరత్తు చేయాలి. ప్రధానంగా కరోనాతో మనదేశంలో ప్రభుత్వ రంగంలో వైద్యం ఎంత దయనీయంగా ఉందో తెలిసింది. అలాగే మన వైద్యరంగం ఎంతగా దిగజారిపోయిందో కూడా తెలిసి వచ్చింది. విద్యావైద్య రంగం దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతూ వస్తున్నాయి. ఈ దశలో కాంగ్రెస్ పార్టీ ఈ సర్వపాపాలకు కారణమని చెప్పక తప్పదు. అనేక దశాబ్దాలు అధికారంలో ఉన్నా వీటిని విస్మరించి పాలన చేసింది. అయినా ప్రధాన ప్రతిపక్షంగా ఇప్పుడు సమస్యలను ఏకరవు పెట్టడంలో చాతుర్యం ప్రదర్శించాలి. అనవసర ప్రసంగాలు కట్టిపెట్టాలి. ప్రధానంగా కరోనాతో ప్రజలు పడ్డ ఇబ్బందులు, రవాణా లేక వారు పడ్డ కష్టాలు చర్చించాలి. ఉపాధి కలోపోయి కోట్లాది మంది అన్నమో రామచంద్రా అంటూ కాలం గడుపు తున్నారు. అలాగే నీట్,జెఇఇ తదితర పరీక్షలపై గళమెత్తిన విపక్షాలు అసలు విద్యారంగ పటిష్టతపై చర్చించాలి. కరోనా కాలంలో విద్యాసంస్థలను నడపడమెలా అన్నది కసరత్తు చేసి పార్లమెంటులో ప్రస్తావించాలి. మోడీపై ఎదురుదాడి చేద్దామన్న ఆలోచన నుంచి తమ వ్యూహాన్ని మార్చాలి. ఉద్యోగాలు కోల్పోయిన వారి గురించి..ధరల పెరుగుదల, ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీ, రవాణా సౌకర్యాలు,ఉపాధి కల్పన వంటివి చర్చించాలి. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళాబిల్లు వంటి వాటిపైనా చర్చ చేయాలి. వాకౌట్లు, అల్లర్లు, వంటివి కాకుండా పార్లమెంట్ ప్రొసీడింగ్‌లో పద్ధతి మేరకు సమస్యలను ప్రస్తావించే చాతుర్యం ప్రదర్శించాలి. గతానికి భిన్నంగా ప్రస్తుతం ఓ సంక్షోభ సందర్భంలో సమావేశాలు జరుగ బోతున్నాయి. అందువల్ల ఈ సమస్యలు ప్రస్తావించడం అవసరం. అలాగే విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని చెబుతున్న మోడీ ప్రభుత్వం.. మహిళా బిల్లును కూడా గట్టెక్కించేలా విపక్షాలు కృషి చేయాలి. మహిళలకు రాజకీయంగా హక్కు దక్కేలా చేయాలి. బిజెపికి సభలో సంపూర్ణ మెజార్టీ ఉన్నా మహిళా బిల్లుకు మాత్రం మోక్షం దక్కడంలేదు. దీనిని గట్టెక్కించడంలో కనీసం ప్రస్తావన కూడా జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన రెండోసారి అనేక విప్లవాత్మక బిల్లులకు మోక్షం దక్కింది. ట్రిపుల తలాక్ తీసుకుని వచ్చిన మాదిరిగానే మహిళా బిల్లును కూడా గట్టెక్కిస్తే మహిళలు చిరకాం గుర్తుంచుకుంటారు. బిజెపి కూడా మహిళా బిల్లును తీసుకుని రాలేకపోయిందన్న విషయాన్ని సభలో ప్రస్తావించాలి. నిజానికి మహిళా బిల్లును ఆమోదించక పోవడం బిజెపి ఘోర వైఫల్యంగానే చూడాలి. గత కొన్నేళ్లుగా ఇది కోల్డ్ స్టోరేజిని దాటి రావడం లేదు. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో సగం శాతం మంది మహిళలు కోరకుంటున్న మహిళా బిల్లుపై స్పష్టం చేయడం లేదు. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా గత రెండు దశాబ్దాలుగా మహిళా బిల్లు మాత్రం గట్టెక్కలేకపోతోంది. లోక్‌సభలో సంపూర్ణ మెజార్టీ ఉన్నా మోడీ ప్రభుత్వం దీనిని ముందుకు తీసుకుని వచ్చే ప్రయత్నం చేయడం లేదు. మహిళా సమానత్వమే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. ఇలా అనేక అంశాలను పారల్మెంటు ముందుకు తీసుకుని వచ్చే విధంగా కృషి చేసే బాధ్యత విపక్షాలదే అనడంలో సందేహం లేదు. ఇకపోతే దేశవ్యాప్తంగా విద్యారంగం కునారి ల్లింది. ఆన్‌లైన్ తరగతుల ద్వారా ఎగువ మధ్యతరగతి ప్రజలకు భారం కానుంది. వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో ముందుండాలి. పేదతరగతి వారు ఆన్‌లైన్ తరగతుల ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలు, వివక్షలపై స్పందించడం లేదు. ప్రైవేట్ విద్యాసంస్థల దాష్టీకం వల్ల దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రైవేట్ టీచర్లు రోడ్డున పడ్డారు. వారంతా ఇప్పుడు అడుక్కు తినే స్టేజీలో ఉన్నారు. కొందరు తోపుడుబళ్లతో వ్యాపారం చేసుకుంటున్నారు. ఇలా కరోనా కారణంగా అనేకానేక రంగాలు చితికి పోయాయి. ప్రాణాలకు తెగించి వైద్యులు వైద్యం అందిస్తున్నా భరోసా లేదు. పోలీసులు నిరంతరంగా శ్రమిస్తున్నా కరోనాకు బలవుతున్నారు. అంతెందుకు ప్రజా ప్రతినిధులు కూడా కరోనాబారిన పడి మరణిస్తున్నారు. ఈ సమస్యలను చర్చించేందుకు లోక్‌సభలో మద్దతు పలికే పార్టీల్ని కూడగట్టే యత్నాలను చేయాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికారపక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలంద రికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. ప్రభుత్వాలు ఏకపక్ష ధోరణితో విభజించి పాలించే తీరు పక్కన పెట్టకుంటే అది ఎంత మాత్రం సాధికారత సాధనకు ఉపయోగపడదు. అందువల్ల ప్రభుత్వంతో కలసి సమస్యలను చర్చించి, వాటికి అర్థవంతమైన పరిష్కారం చూపే దిశగా విపక్షాలు బాధ్యతాయుతంగా పోరాడాలి. కరోనా కష్టాలను ఎదుర్కొనేలా, ప్రజలకు అండగా నిలిచేలా పార్లమెంట్ సమావేశాల్లో పలు అంశాలపై చర్చ జరగాలి. వాటికి పరిష్కారం లభించాలి. ఈ ప్రయత్నంలో అధికార, విపక్షం అన్న తేడా లేకుండా అంతా కలసికట్టుగా సమస్యలపై చర్చించి ప్రజల పక్షాన నిలవాలి. లేకుంటే ప్రజలు క్షమించరని గుర్తించాలి. ప్రజలను ఏ విధంగా ఆదుకుంటారో పార్లమెంట్ వేదికగా హామీలు దక్కాలి.

స్థానిక ఉత్పత్తికి పెద్ద ప్రోత్సాహం; 1200 క్వింటాళ్ళ అవనూనె కోసం ఐటిబిపి నుంచి కెవిఐసికి తొలి కొనుగోలు ఉత్తర్వు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 29:ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి)1200 క్వింటాళ్ళ కచ్చి ఘని (శీతల పీడనంతో వెలికి తీసే)ఆవ నూనె కోసం ఇండో ? టిబెటన్ బోర్డర్ పోలీసు (ఐటిబిపి)నుంచి తొలి కొనుగోలు ఉత్తర్వును స్వీకరించింది. దాని విలువ రూ. 1.73 కోట్లు.జూలై 31న కెవిఐసి, ఐటిబిపి అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసిన కొద్ది వారాల్లోనే ఈ కొనుగోలు నిర్దేశం వచ్చింది. ప్రధాన మంత్రి "స్వయం సమృద్ధ భారతం", "స్థానికం కోసం స్వరం (వోకల్ ఫర్ లోకల్)" పిలుపునకు అనుగుణంగా ఈ ఒప్పందం జరిగింది. కొనుగోలు ఉత్తర్వు వచ్చిన తేదీ నుంచి 30 రోజుల లోపల ఐటిబిపికి ఉత్పత్తిని సరఫరా చేస్తామని కెవిఐసి ఒక ప్రకటనలో తెలిపింది.

ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ కెవిఐసి ప్రయత్నాలను ప్రశంసించారు. ఇది స్థానిక ఉత్పత్తిని ప్రోత్సహిస్తుందని, గ్రామీణ పరిశ్రమలపై ఆధారపడిన లక్షల మందికి సాధికారతను చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కొనుగోలు ఉత్తర్వు... అధిక నాణ్యతతో కచ్చి ఘని ఆవ నూనెను ఉత్పత్తి చేసే ఖాదీ సంస్థలలో అదనపు ఉద్యోగాలను సృష్టిస్తుందని కెవిఐసి తెలిపింది. నిర్దేశిత గడువు 30 రోజులలో సరఫరాను పూర్తి చేయడానికి 3 షిఫ్టులలో పని చేయవలసిందిగా ఖాదీ సంస్థలను కెవిఐసి ఆదేశించింది. ఈ కొనుగోలు నిర్దేశం ఖాదీ శ్రామికులకు లక్షలాది అదనపు పని గంటలను కల్పిస్తుందని, తద్వారా స్థానిక ఉత్పత్తికి ప్రోత్సాహమిస్తుందని కెవిఐసి పేర్కొంది.

"ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్"కు మద్దతు ఇచ్చేందుకు గాను స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని హోం శాఖ మంత్రి శ్రీ అమిత్ షా పారా మిలిటరీ దళాలను ఆదేశించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. దేశ వ్యాప్తంగా ఉన్న సిఎపిఎఫ్ క్యాంటీన్లలో "స్వదేశీ" ఉత్పత్తులను మాత్రమే అమ్మడాన్ని శ్రీ అమిత్ షా తప్పనిసరి చేసినట్లు కెవిఐసి తెలిపింది.

అన్ని పారా మిలిటరీ దళాల తరపున సరుకులు సేకరించడం కోసంకేంద్ర హోంమంత్రిత్వ శాఖ నియమించిన నోడల్ ఏజెన్సీ ఐటిబిపి.

ఈ కొనుగోలు ఉత్తర్వునుకెవిఐసి ఛైర్మన్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా స్వాగతించారు.మన గ్రామీణ పరిశ్రమలను బలోపేతం చేసి స్థానిక చేతి వృత్తుల వారికి సాధికారత కల్పించే దిశగా పడిన పెద్ద ముందడుగుగా ఈ పరిణామాన్ని ఆయన అభివర్ణించారు."స్థానిక ఉత్పత్తిని ప్రోత్సహించి మన గ్రామీణ పరిశ్రమలను బలోపేతం చేయడంద్వారా మాత్రమే మన ప్రజల ఆర్థిక ఇబ్బందులను తొలగించి వారి కోసం సుస్థిరమైన జీవనోపాదిని సృష్టించగలం. అదే సమయంలో సరిహద్దులలో ఉన్న మన జవాన్లు ఉత్తమ నాణ్యతతో కూడిన ఆవ నూనెను పొందుతారు. గడువు కంటే ముందే సరఫరా జరిగేలా మేము చూస్తాము" అని సక్సేనా చెప్పారు.

ఏడాది కాలానికి గాను ఒక అవగాహనా ఒప్పందం (ఎంఒయు)పై కెవిఐసి, ఐటిబిపి సంతకాలు చేశాయి. అది తర్వాతపొడిగింపబడుతుంది. సరఫరాకు సిద్ధమవుతున్న తర్వాతి ఉత్పత్తులలో ఖాదీ చాపలు (దారి), దుప్పట్లు, పరుపు షీట్లు, దిండు కవర్లు, పచ్చళ్లు, తేనె, అప్పడాలు, సౌందర్య సాధనాలు తదితరాలు ఉన్నాయి. నూనె, దారి మొత్తం విలువ సుమారు రూ. 18 కోట్లు ఉంటుంది.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భారత్-సింగపూర్ 14వ రక్షణ విధాన చర్చలు

భారత్-సింగపూర్ మధ్య, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 14వ రక్షణ విధాన చర్చలు జరిగాయి. భారత్, సింగపూర్ రక్షణ శాఖ కార్యదర్శులు డా.అజయ్ కుమార్, చాన్ హెంగ్ కీ సహాధ్యక్షుల హోదాలో చర్చల్లో పాల్గొన్నారు.

భారత్-సింగపూర్ మధ్య ఉన్న అనేక ద్వైపాక్షిక రక్షణ సంబంధ అంశాలపై చర్చించారు. రక్షణ భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడానికి రెండు దేశాలు అంగీకరించాయి.

"మానవత సాయండవిపత్తు ఉపశమనం" అమలు ఒప్పందంపై సమావేశం చివరిలో రెండు దేశాలు సంతకాలు చేశాయి.

పిఎం-జెడివై 6 సంవత్సరాల కాలాన్ని ఫలప్రదంగా పూర్తి చేసుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసిన ప్రధాన మంత్రి

న్యూ ఢిల్లీ, ఆగస్టు 29:జన్ ధన్ యోజన కు 6 సంవత్సరాల కాలం ఫలప్రదం గా ముగిసిన సందర్భం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హర్షాన్ని వ్యక్తం చేశారు. పిఎం-జెడివై విజయవంతం అయ్యేందుకు అలుపెరగక పాటుపడ్డ వారందరిని కూడా ఆయన ప్రశంసించారు.

"బ్యాంకింగ్ సదుపాయాన్ని అందుకోని వారికి బ్యాంకింగ్ సేవల ను అందించాలన్న మహత్త్వాకాంక్ష తో ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ను ఆరు సంవత్సరాల క్రితం, ఈ రోజు నే, ప్రారంభించడమైంది. ఈ కార్యక్రమం పేదరికాన్ని నిర్మూలించేటటువంటి అనేక చొరవల కు ఆధారభూతం గా నిలచి కోట్ల కొద్దీ ప్రజల కు లబ్ధి ని అందిస్తూ, అంతవరకు ఉన్న వ్యవస్థ లో ఓ మార్పు ను తీసుకువచ్చింది.

ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన సౌజన్యం తో అనేక కుటుంబాల భవిత కు భద్రత ఏర్పడింది. ఈ పథకం లో ఎక్కువ భాగం లబ్ధిదారులు మహిళలు, ఇంకా గ్రామీణ ప్రాంతాల కు చెందినవారూను. పిఎం-జెడివై ని ఒక సఫలమైనటువంటి కార్యక్రమం గా తీర్చిదిద్దడం కోసం అలసట ఎరుగకుండా శ్రమించిన వారందరిని కూడా ఈ సందర్భం లో ప్రశంసిస్తున్నాను" అని ఒక సందేశం లో ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

చొప్పదండి ఎమ్మెల్యే తీరుతో పార్టీలో అసమ్మతి

ఇటీవలి కో ఆప్షన్ ఎన్నికల్లో రుచి చూపిన నేతలు

కరీంనగర్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దూకుడుకు పార్టీలో పగ్గాలు పడుతున్నాయి. ఇటీవలి ఘటనలతో ఇప్పుడాయన పార్టీలో అందరితో మంచిగా ఉండే ప్రయత్నాల్లో ఉన్నారు. విపక్ష పార్టీతో కలిసి సొంత పార్టీ సభ్యులే ఆయనకు ఊహకందని విధంగా సమాధానం ఇచ్చారు. ఈ పరిణామంతో ఎమ్మెల్యే ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రవిశంకర్ తొలిసారి ఎమ్మెల్యే అయినా రాజకీయాలు వంటబట్టలేదు. వ్యతిరేకులను మాత్రం పెంచుకుంటూ పోతున్నారని టీఆర్ఎస్‌లో ఓ వర్గం అభిప్రాయపడుతోంది. ఆయన ఏకపక్ష నిర్ణయాలతో చొప్పదండి రాజకీయం ఇంకా మలుపులు తిరుగుతుందని అంటున్నారు. ఇటీవలి ఘటనతో అయినా సర్దుబాటుకు వస్తానా అన్నది చూడాలన్న చర్చ సాగుతోంది. మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్యానెల్ నెగ్గలేదు. ఎమ్మెల్యే సూచించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటేసి.. తమ ప్యానెల్‌ను గెలిపించుకున్నారు కౌన్సిలర్లు. కౌన్సిలర్లు ఇచ్చిన ఝలక్కి ఆ ఎమ్మెల్యేకు దిమ్మ తిరిగింది. సొంత ఇలాకాలోనే పరువు పోవడంతో సరిదిద్దుకునేందుకు ఇప్పుడు నానతంటాలు పడుతున్నారట. ఇటీవల వాస్తవానికి కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక విషయంలో ఎమ్మెల్యేకు.. టీఆర్ఎస్ కౌన్సిలర్లకు మధ్య అస్సలు పడటం లేదు. ఎమ్మెల్యే సూచించిన అభ్యర్థులు వద్దేవద్దని ముఖం మీదే చెప్పేశారు. కానీ.. ఆయన పట్టించుకోలేదని సమాచారం. దీంతో ఎమ్మెల్యేకు షాక్ ఇవ్వాలనే ఉద్దేశంతో పోటీ ప్యానెల్‌ను బరిలో దించి పంతం నెగ్గించుకున్నారని ప్రచారం సాగింది. ఇలా కౌన్సిలర్లే సొంత ప్యానెల్‌ను బరిలో దించడం.. గెలిపించుకోవడం.. అధికార పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇలా గెలిచిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగానే పత్రాలు అందజేయడం కొసమెరుపు. అయితే.. ఈ తిరుగుబాటు మున్సిపాలిటీకే పరిమితం అవుతుందా.. లేక నియోజకవర్గం అంతా పాకి.. భవిష్యత్‌లో నూ కొనసాగుతుందా అన్నది అర్థం కావడం లేదట. తాజా పరిణామాలతో పార్టీ నేతలను పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్యే నిర్ణయాలు తీసుకోకపోతే.. చొప్పదండి టీఆర్ఎస్‌లో ముసలం పుడుతుందనేది కొందరి వాదన. చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక చాలా రోజులు నుంచీ పెండింగ్‌లో ఉంది. టీఆర్ఎస్‌లో ఆశావహులు చాలా మంది ఉన్నారు. ఎవరో ఒకరిని ఎంపిక చేస్తే.. మిగతా వారి నుంచి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందనే కారణంతో ఎన్నికను పక్కన పెడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ విషయంలో ఎమ్మెల్యే రవిశంకర్ భయపడుతున్నది ఒక్కటైతే.. ఆయన ఎవరి పేరునూ ఖరారు చేయకపోవడం పార్టీ శ్రేణులకు ఆగ్రహానికి కారణం అవుతుందట. ప్రస్తుతం ఎమ్మెల్యే వర్సెస్ అసమ్మతి వర్గం అన్నట్లుగా నియోజకవర్గ రాజకీయాలు మారిపోయాయి. ఇదే సమయం అనుకున్నాయో ఏమో కానీ విపక్ష కాంగ్రెస్, బీజేపీలు సైతం అసమ్మతి వర్గానికి దన్నుగా నిలుస్తూ రాజకీయాలను రక్తి కట్టిస్తున్నాయి.

పల్లెల్లో పారిశుధ్యానికి పెద్దపీట

గ్రామాలను చైతన్యపరుస్తున్న అధికారులు కరోనాతో స్వీయనియంత్రణలో ప్రజలు

నిర్మల్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని.. పల్లెలు ప్రగతి బాటలో పయనించేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా స్థానికుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా పాటిస్తున్నారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జిల్లాలోని వివిధ మండలాల్లో విస్తృతంగా పర్యటించి.. సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. కరోనా సంక్షోభంలో తీసుకోవాల్సిన ఉద్దేశాలు, లక్ష్యాలను వివరిస్తున్నారు. గ్రామాలను పరిశుభ్రంగా మార్చుకోవడం, పచ్చదనం పెంచే కార్యక్రమాలు చేపట్టడం, ప్రజల భాగస్వామ్యాన్ని విస్తృతంగా పెంపొందించడం, నియంత్రిత పద్ధతిలో నిధుల వినియోగం, ప్రజాప్రతినిధులు, అధికారుల్లో జవాబుదారీతనం పెంచడం, వార్షిక, పంచవర్ష ప్రణాళికలు తయారు చేయడం వంటి లక్ష్యాలతో చేపట్టిన ఈ కార్యక్రమంతో ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. కరోనా నేపథ్యంలో ప్రజలు కూడా దీనికి ప్రాధాన్యం ఇస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 19మండలాలు ఉండగా.. ఇందులో 18గ్రామీణ మండలాలున్నాయి. వీటి పరిధిలో 396 గ్రామ పంచాయతీలు ఉండగా.. అన్ని గ్రామ పంచాయతీల్లో 30 రోజుల ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక విస్తృతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం అమలు కోసం ఇప్పటికే గ్రామ పంచాయ తీలకు మండల స్థాయి అధికారులను, మండలాలకు జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు. వీరితో పాటు ఎంపీడీవోలు, ఎంపీవోలు ఆయా గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాల అమలు తీరును పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా.. లేదా.. అని పర్యవేక్షిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అమలు చేస్తుండగా.. అక్టోబర్ నాటికి ఫలలెలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు. పంచాయతీలు, అధికారులు చేపట్టిన విస్తృత ప్రచారం ప్రజల్లో చైతన్యం రగిలిస్తోంది. దీంతో గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి.. భాగస్వాములవుతున్నారు. దీంతో పాటు గ్రామాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని కొందరు ముందుకు వస్తున్నారు. గతేడాది పారిశుధ్యంలో భాగంగా కూలిన ఇండ్లు, పాడు బడిన పశువుల కొట్టాలు, వీధుల్లో పిచ్చి మొక్కల తొలగింపు, పాడుబడిన బావుల పూడ్చివేత, నిరుపయోగంగా ఉన్న బోర్ల తొలగింపు, మురుగుకాల్వలను శుభ్రం చేయడం, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్యం నెలకొల్పేందుకు, సంతలు, మార్కెట్ల ప్రదేశాలను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం, తడి, పొడి చెత్త బుట్టల ఏర్పాటు, చెత్తను డంపింగ్ యారుల్లోనే వేసేలా స్థానికులకు ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ పంచాయతీల్లో మొక్కలను నాటే ప్రదేశాలను గుర్తించడం, నర్సరీలను ఏర్పాటు చేయడం కోసం స్థలాల ఎంపిక, శ్మశాన వాటికల నిర్మాణం వంటి వాటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. గ్రామాల్లో ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తించి.. పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించారు. గ్రామసభలు నిర్వహించి.. వార్షిక, పంచవర్ష ప్రణాళికలు రూపొందించేందుకు నిర్ణయించారు. ఈ ప్రకారమే గ్రామాల్లో పనులు చేపట్టి.. నిధుల వినియోగం చేయనున్నారు.

ప్రధానమంత్రి జన్-ధన్ యోజన (పిఎంజెడివై) - ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కోసం

ప్రారంభించిన జాతీయ స్థాయి కార్యక్రమం అమలు ఆరు సంవత్సరాలు పూర్తి

న్యూ ఢిల్లీ, ఆగస్టు 29:ఇంతవరకు సమాజంలో నిరాదరణకు, సామాజికంగా -ఆర్థికంగా నిరాకరణకు గురవుతున్న వర్గాలకు మద్దతు ఇచ్చి ఆర్థిక కార్యకలాపాల్లో అందరినీ భాగస్వాములను చేయడానికి ఆర్థికమంత్రిత్వ శాఖ కట్టుబడింది. సమ్మిళిత వృద్ధికి దోహదపడే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ (ఆర్థిక కార్యకలాపాల్లో అందరి భాగస్వామ్యం) ప్రభుత్వ జాతీయ ప్రాధాన్యత. వ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థలోకి పేద వర్గాల పొదుపు పెట్టుబడులు తేవడం ద్వారా వారికి ఆదాయ వనరు అందుబాటులోకి తేవడం అత్యంత ప్రధానం. అవసరం ఏర్పడినప్పుడు తమ ఖాతాల్లో నుంచి సొమ్ము ఉపసంహరించుకునే ఆదాయవనరు అందుబాటులో ఉంచడం వల్ల ఆ కుటుంబాలు అవాంఛనీయ వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో చిక్కుకోకుండా ఉంటారు. ఈ హామీ నెరవేర్చే దిశగా చేపట్టిన ప్రధాన కార్యక్రమమే ప్రధానమంత్రి జన్ ధన్ యోజన. ప్రపంచంలోని అతి పెద్ద ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కార్యక్రమాల్లో ఇదొకటి.

2014 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ పిఎంజెడివైని ప్రకటించారు. అదే నెల 28వ తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విషవలయం నుంచి పేదలు విముక్తులవుతున్న పర్వదినంగా దీన్ని నిర్వహించుకోవాలని ప్రధానమంత్రి అన్నారు.పిఎంజెడివై 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఆ పథకం ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ "శ్రీ మోదీ ప్రభుత్వం ప్రజాసంక్షేమ లక్ష్యంతో చేపట్టిన ఆర్థిక కార్యక్రమాలకు పునాది ప్రధానమంత్రి జన్ ధన్ యోజన" అన్నారు. "ప్రత్యక్ష నగదు బదిలీ కావచ్చు, కోవిడ్-19 ఆర్థిక సహాయం, పిఎం-కిసాన్, ఎంజిఎన్ఆంఇజిఏ వేతనాల పెంపు, జీవిత/ ఆరోగ్యబీమా కవరేజి కల్పన, యువజనుల్లో ప్రతీ ఒక్కరికీ బ్యాంకు ఖాతాలు అందించడంలో తొలి అడుగు వంటి పిఎంజెడివై నిర్దేశిత లక్ష్యాలన్నీ ఇంచుమించుగా పూర్తయ్యాయి" అని ఆమె చెప్పారు.ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ కూడా ఈ సందర్భంగా పిఎంజెడిదైపై తన ఆలోచనలు పంచుకున్నారు. "ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ నాయకత్వంలో పిఎంజెడివై బ్యాంకింగ్ సదుపాయాలు అందుబాటులో లేని వారిని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకొచ్చింది. భారత ఆర్థిక నిర్మాణాన్ని విస్తరించింది. 40 కోట్ల మందికి పైగా ఖాతాదారులకు ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కల్పించింది. ఈ పథకం లబ్ధిదారుల్లో అధిక సంఖ్యలో మహిళలే ఉన్నారు. గ్రామీణ ఖాతాలే ఇందులో అత్యధికం" అని ఆయన చెప్పారు. "నేటి కోవిడ్-19 కల్లోలిత సమయంలో సమాజంలో సరైన రక్షణ లోపించిన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం, సాధికారత సాధన డిబిటి ద్వారా ఎంత వేగంగా, నిరంతరాయంగా సాధించామో మనం కళ్లారా చూశాం. పిఎం జన్ ధన్ ఖాతాల ద్వారా నిర్వహించిన డిబిటి ప్రభుత్వం అందించిన ప్రతీ ఒక్క రూపాయి లబ్ధిదారులకు నేరుగా చేరడానికి భరోసాగా నిలిచింది. వ్యవస్థాత్మకమైన లీకేజిలకు అడ్డుకట్ట వేసింది" అన్నారు.

ఢిల్లీ డిఈఆర్సీ కొత్త టారిఫ్ ప్రకటన

-విద్యుత్ ఛార్జీలు పెంచరాదని నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీలోని విద్యుత్ వినియోగదారులకు ఉపశమనం కలిగించే వార్త వెలువడింది. కరోనా మహమ్మారి కారణంగా విద్యుత్ బిల్లులను పెంచకూడదని ఢిల్లీ విద్యుత్ నియంత్రణ కమిషన్ (డీఈఆర్సీ) నిర్ణయించింది. ఈ మేరకు డీఈఆర్సీ కొత్త టారిఫ్ రేటును ప్రకటించింది. కోవిడ్ -19 ను దృష్టిలో ఉంచుకుని, పారిశ్రామిక, ప్రభుత్వ యూనిట్లు, దేశీయ వినియోగదారుల సౌలభ్యం కోసం సెప్టెంబరులో రోజులో వేర్వేరు సమయాల్లో వేర్వేరు రేట్ల కింద 20 శాతం సర్‌చార్జ్ మినహాయింపు ఇవ్వనున్నట్లు డీఈఆర్సీ తెలిపింది.దీనికితోడు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి ఇ-వెహికల్ ఛార్జింగ్ స్టేషన్లకు తక్కువ ధరకు విద్యుత్తును అందిస్తామని, గత ఏడాది మాదిరిగానే పుట్టగొడుగుల సాగును ప్రోత్సహించడానికి చౌక విద్యుత్తు కొనసాగుతుందని పేర్కొంది. దేశీయేతర వినియోగదారుల టైమ్ ఆఫ్ డే (టీఓడీ)పై విధించే సర్‌చార్జీని కూడా మాఫీ చేసింది. ఈ కోవలోకి వచ్చే వినియోగదారులకు విద్యుత్ ఛార్జీలపై 20 శాతం సర్‌చార్జీ వసూలు చేయరు. రెండు కిలోవాట్ల ఆమో దం పొందిన లోడ్ కలిగిన వినియోగదారులు నెలకు కిలోవాట్‌కు రూ. 20 చెల్లించాలి. మూడు నుంచి ఐదు కిలోవాట్ల మీటర్ల లోడ్ కలిగిన

కరోనాతో ఆదాయం తగ్గినా సంక్షేమం ఆగలేదు

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి హరీష్

మూడుసార్లు ప్లాస్మా దానం చేసిన కానిస్టేబుల్‌కు అభినందన

సంగారెడ్డి,ఆగస్ట్29(నేటినిజం ప్రతినిధి): కరోనాతో ఆదాయం తగ్గినా సీఎం కేసీఆర్ సంక్షేమ కార్యక్రమాలు ఆపడంలేదని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరోనా సంక్షోభంలోనూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగడం లేదన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,400 కోట్లు రైతుబంధు సాయం అందజేశామన్నారు. ఈ విపత్కర సమయంలో కూడా పేదల ఆసరా పెన్షన్ల కోసం వేయి కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఇదిలావుంటే ఓ కానిస్టేబుల్ చేసిన మంచి పనికి మంత్రి హరీష్ రావు ఫిదా అయిపోయాడు. తెలంగాణ సమాజం నిన్ను చూసి గర్విస్తోంది అంటూ ఆ పోలీసు మీద పొగడ్తల వర్షం కురిపించారు మంత్రి హరీష్. అసలు ఆ కానిస్టేబుల్ ఏం చేసాడంటే... కొన్ని రోజుల కింద కానిస్టేబుల్ చంద్రశేఖర్ కు కరోనా సోకింది. కరోనా నుంచి కోలుకున్న చంద్రశేఖర్ ఏకంగా మూడుసార్లు ఎ÷-లాస్మా దానం చేసాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి హరీష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ' కరోనాను గెలవడమే కాకుండా ఎ÷-లాస్మా దానం చేసి అందరి మనసులూ గెలిచిన సిద్ధిపేట జిల్లా, రాయపోల్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కు అభినందనలు. మూడుసార్లు ఎ÷-లాస్మా దానం చేసిన నీపెద్ద మనసు అందరికీ ఆదర్శం. కరోనా పట్ల ప్రజల్లో నెలకొన్న అపోహలను నీలాంటి యువకులే తొలగించగలరు. తెలంగాణ సమాజం నిన్నుచూసి గర్విస్తోంది.' అంటూ మంత్రి హరీష్ రావు ప్రశంసించారు.

గతంలో భయంకర వ్యాధులు వచ్చినా భయపడలేదు

కరోనాతో మాత్రం ప్రజల్లో తీవ్ర భయం నెలకొంది

దానిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ యత్నించాలి

ప్రైవేట్ ఆస్పత్రులకు లక్షల్లో సమర్పించడం దండగ

-రెసిడెన్షియల్ అసోసియేషన్లతో మంత్రి ఈటెల

హైదరాబాద్,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): ప్రపంచంలో కరోనాకంటే భయంకరమైన వ్యాధులు ఎన్నో వచ్చినా భయపడని ప్రజలు ..కరోనాతో ఇప్పుడు ఎక్కువ భయపడుతున్నారని మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. ముందుగా ఆ భయాన్ని పొగొట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. దేశంలో నలుమూలల ఏ మంచి కార్యక్రమం జరిగినా దానిని అనుసరించామని, ఆ చికిత్సలను మనవారికి అందిస్తున్నామని తెలిపారు. పట్టణపేద ప్రజల ముంగిట్లోకి వైద్యం తీసుకు రావడమే లక్ష్యంగా బస్తీదవాఖానాలను తీసుకువచ్చామన్నారు. ఇప్పటికే 200 బస్తీదవాఖానాలను ప్రారంభించాము. మరో 100 బస్తీదవాఖానాలను త్వరలో ప్రారంభిస్తామన్నారు. బస్తీ దవాఖానాల్లో సాయంత్రం క్లినిక్‌లుకూడా ప్రారంభించాము. బస్తీ దవాఖానాల్లో మందులకు కొదవలేదు. యూపిహెచ్సి, బస్తీ దవాఖానాల్లో 145 చోట్ల కరోనా టెస్టులు చేస్తున్నట్టు తెలిపారు. ఇవి కాకుండా మొబైల్ క్యాంప్‌లు కూడా పెడుతున్నామని మంత్రి తెలిపారు. వారం రోజుల నుంచి తెలంగాణలో రోజుకు 50 నుంచి 60వేల టెస్టులు చేస్తున్నాము. కరోనాను ముందుగా గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. అందుకే పరీక్షల సంఖ్య పెంచుతున్నామని చెప్పారు.

దేశంలో మరణాల కంటే తెలంగాణలో మరణాల శాతం తక్కువగా వుంది. మన రాష్ట్రంలో మరణాలశాతం 0,7 మాత్రమే అన్నారు. కరోనా వల్ల ప్రజల్లో కలుగుతుంది ఒకటి భయం అయితే మరోటి సోషల్‌స్టిగ్. వీటిని పొగొట్టల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా రెసిడెన్షియల్ అసోసియేషన్లు ముందుకు రావాలని కోరారు. కరోనా వచ్చిన వారిని వెలివేసినట్టు చూడడం మంచిది కాదు. కరోనాకు చంపే శక్తి లేదు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ఇబ్బందులుతప్పవు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు అందుబాటులో ఉన్నాయి. ప్రైవేట్‌కి వెళ్లి అప్పుల పాలు కావద్దని మంత్రి ఈటల విజ్ఞప్తిచేశారు. కరోనా బాధితులకు ఆశ్రయం కల్పించేందుకు కాలనీ అసోసియేషన్లు ముందుకు రావాలని మంత్రి ఈటల రాజేందర్ కోరారు. నగరంలోని కోఠి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రి ఈటెలను హైదరాబాద్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో దాతృత్వానికి కొదవలేదన్నారు. కరోనా సమయంలో పేదలను ఆదుకోవడానికి అనేక మంది సహాయం చేశారన్నారు. సహాయం చేసేందుకు ముందుకువచ్చిన వారికి సహకరించాలని సీఎం కేసీఆర్ చెప్పారన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని.. ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి అప్పుల పాలు కావొద్దని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. లక్ష రూపాయలయ్యే కరోనా చికిత్సకు ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులు రూ.30లక్షల వరకు వసూలు చేయడం సబబు కాదని ఆయన ఆక్షేపించారు. విపత్కర పరిస్థితుల్లో ఇలాంటి వ్యాపార ధోరణి మంచిది కాదన్నారు. ఇకపోతే కరోనా సోకిన వారిని వెలివేసినట్లు చూడటం మంచిది కాదని చెప్పారు. ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేస్తే సాధించలేనిది ఏదీ ఉండదని.. కరోనాపై పోరులో రెసిడెన్షియల్ సంఘాలన్నీ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కరోనా పాజిటివ్ వచ్చిన వారు ఉండేందుకు కమ్యూనిటీ హాళ్లు, క్లబ్ హౌజ్‌లను ఇస్తే.. ప్రభుత్వం మందులు, భోజనం అందజేస్తుందని కాలనీ సంఘాలకు మంత్రి తెలిపారు. కరోనా వైరస్‌ను వీలైనంత ముందుగా గుర్తిస్తే ప్రాణాలను కాపాడవచ్చన్న ఉద్దేశంతోనే కొవిడ్ పరీక్షల సంఖ్య పెంచినట్లు మంత్రి వివరించారు. కరోనా పరీక్షలు, చికిత్సల వివరాలు తెలిపేందుకు నోడల్ అధికారిని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఈటల తెలిపారు.

బీహార్ ఎన్నికలు వాయిదా వేయమని చెప్పలేం

కరోనా కారణంగా వాయిదా కోరిన పిటిషన్ తిరస్కరణ

వాయిదా వ్యవహారాన్ని ఇసి చూసుకుంటుందన్న సుప్రీం

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): కోవిడ్ కారణంగా బీహార్ ఎన్నికలను వాయిదా వేయలేమని సుప్రీంకోర్టు శుక్రవారంనాడు స్పష్టం చేసింది. కోవిడ్ నుంచి బీహార్‌కు విముక్తి లభించేంత వరకూ ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ అంశంపై ఏం చేయాలన్న దానిపై ఎన్నికల కమిషన్‌కు తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాకుండా ఆపాలని జస్టిస్ అశోక్ భూషణ్ సారథ్యంలోని బెంచ్ ముందు పిటిషనర్ తన వాదన వినిపించారు. దీనికి బెంచ్ స్పందిస్తూ 'ఎన్నికలు నిర్వహించవద్దని మేము ఈసీని ఎలా అడుగుతాం?' అని ప్రశ్నించింది. అసాధారణ పరిస్థితుల్లో ఎన్నికలను వాయిదా వేయవచ్చని ప్రజాప్రాతినిధ్యం చట్టం చెబుతోందని పిటిషనర్ వాదన చేశారు. దీనికి బెంచ్ అంతే సూటిగా స్పందించింది. దీనిపై ఈసీనే నిర్ణయం తీసుకోవాలని, అత్యున్నత న్యాయస్థానం కాదని స్పష్టం చేసింది. ఎన్నికలు

నిర్వహించవద్దని ఈసీని ఆదేశించలేమని పునరుద్ఘాటించింది. మనుషుల ప్రాణాలు ముఖ్యం కానీ, ఎన్నికలు కాదని, కరోనా వైరస్‌తో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని పిటిషనర్ వాదించారు. దీనికి బెంచ్ స్పందిస్తూ, అలాంటి ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. బీహార్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇంకా వెలువడనందున ఎన్నికల వాయిదాకు ఇప్పటికిప్పుడు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని కూడా బెంచ్ స్పష్టం చేసింది. బీహార్‌లో పరిస్థితికి (కోవిడ్) సంబంధించి ఎన్నికల కమిషన్, రాష్ట్ర విపత్తుల నిర్వహణా సంస్థ నుంచి నివేదిక కోరాలని కూడా పిటిషనర్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. పరిస్థితిపై ఎన్నికల కమిషన్ తగు జాగ్రత్తలు తీసుకుంటుందని, రిట్ ఈ విధంగా ఉండకూడదని బెంచ్ పేర్కొంటూ, పిటిషన్‌ను తోసిపుచ్చింది.

ఢిల్లీలో రెట్టింపు కానున్న పరీక్షలు

-వెల్లడించిన మంత్రి సత్యేంద్ర జైన్

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): దేశ రాజధానిలో కోవిడ్-19 పరీక్షలు రెట్టింపు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చినప్పటికీ, కేంద్రం హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఓ) ఒత్తిళ్లతో అధికారులు దానిని అమలు చేయలేకపోయారని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యేంద్ర జైన్ అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీలో కోవిడ్-19 పరీక్షలు రెట్టింపు చేసేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమ్మతి తెలిపిందని చెప్పారు. 'సీఎం ఇప్పటికే కోవిడ్ పరీక్షల రెట్టింపునకు ఆదేశాలిచ్చారు. హోం శాఖ ఒత్తిడితో అధికారులు ఆ పని చేయలేకపోయారు. నేను రాసిన లేఖ తర్వాత ఎంహెచ్ఓ వివరణతో పాటు అనుమతి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. త్వరలోనే కోవిడ్ పరీక్షలు రెట్టింపు అవుతాయని ఆశిస్తున్నాను' అని జైన్ అన్నారు. హోం శాఖ తొలుత గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఇతర రాష్ట్రాల వ్యవహారం చూసి ఢిల్లీ గురించి మాట్లాడుతోందని, ఢిల్లీ సీఎం ఆమోదం తెలిపినా, ఎంహెచ్ఓ క్లియరెన్స్ అవసరం కావడం దురదృష్టకరమని అన్నారు.రోజువారీ కోవిడ్-19 కేసుల పరీక్షలను పెంచేందుకు హోం శాఖ అనుమతించడం లేదని ఢిల్లీ ప్రభుత్వం చేసిన ఆరోపణలను ఎంహెచ్ఏ గురువారంనాడు ఖండించింది.

ఐటీ అంటే ఇంటిలిజెంట్ టెక్నాలజీ

తెలంగాణలో ఐటికి మహర్దశ

ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేలా ప్లాన్

ఖమ్మంలో ఐటి టవర్స్‌కు త్వరలో ప్రారంభోత్సవం: పువ్వాడ

ఖమ్మం,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వం ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే అనేక సంస్థలను ఆహ్వానిస్తోందని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఐటీ అంటే ఇప్పుడు ఇంటిలిజెంట్ టెక్నాలజీగా మారుతోందని అభిప్రాయపడ్డారు. కెటిఆర్ చొరవతో అనేక కంపెనీలు తెలంగాణలో పెట్టబుడలకు ముందుకు వస్తున్నాయని అన్నారు. తెలంగాణలో ఐటి ఎన్నోరెట్లు ముందుకు సాగుతోందన్నారు. ఐటీ రంగంలో తెలంగాణ రాష్ట్రం రెండో స్థానంలో ఉందని తెలిపారు. రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీ సేవలు విస్తరించాలని భావించి ఖమ్మంకు ఐటీ హబ్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. ఖమ్మం నడిబొడ్డున రూ.25కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఐటీ హబ్ ట్విన్ టవర్స్‌ను పువ్వాడ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టవర్‌లో సేవలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని, ఇప్పటికే పనులు పూర్తికావచ్చయని తెలిపారు. ఐటీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా వచ్చే నెలలో ప్రారంభోత్సవం చేయనున్నట్లు పేర్కొన్నారు. దీంతో నిరుద్యోగులకు కల్పవల్లిగా మారనుందన్నారు. ఇక్కడ స్థానికులకు మొదట అవకాశం కల్పించ నున్నట్లు తెలిపారు.

పెరుగుతున్న సాంకేతికతను వినియోగించుకొని అభివృద్ధి వైపు పయనించేలా ప్రభుత్వం ఐటీని ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ టవర్‌లోని కంపెనీల్లో ఎంపికైన వారికి నియామక పత్రాలు ఇప్పటికే అందజేశామని పేర్కొన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో టాలెంట్ కేవలం హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ నగరాలకు చెందిన విద్యార్థులకు సొంతం కాదన్నారు.ద్వితీయ శ్రేణి నగరాల్లోకి ఐటీ వస్తుండడంతో దాని నిర్వచనం మారుతుందన్నారు. ద్వితీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోని నైపుణ్యం యువత ఇతర నగరాలకు వలస పోవాల్సి వస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఐటీ పురోభివృద్ధిపై పలు అనుమానాలు ఉండేవని, ఇప్పుడు దేశంలో రెండో స్థానంలో ఉన్నామని తెలిపారు. అప్పట్లో ఐటీ ఎగుమతులు తక్కువగా ఉండేవని, ప్రస్తుతం ఐదేళ్లలో రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఐటీ ఎగుమతులు రూ. 1.28 లక్షల కోట్లకు చేరాయని వివరించారు. యువతకు ఉద్యోగావకాశాల కల్పించేందుకు మరిన్ని ఐటీ సంస్థలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, మున్సిపల్ కమిషనర్ అనురాగ్ జయంతి, మేయర్ పాపాలాల్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ చావా నారాయణ రావు, అధికారులు పాల్గొన్నారు.

హరితహారంలో భాగం కావాలి

హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం ఖమ్మం నగరం 3వ డివిజన్ పరిధిలోని బల్లెపల్లిలో ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి హరిత తెలంగాణ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ మొక్కల నాటింపుతోనే సాధ్యమని పేర్కొన్నారు. పట్టణాలు, గ్రామాల్లోని ఖాళీ స్థలాలు, పొలాల గట్లపై విరివిగా మొక్కలు నాటాలన్నారు. హరితహారం లక్ష్యాన్ని అనుగుణంగా మొక్కలు నాటేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. హరితహారం విజయవంతానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా బాధ్యత తీసుకోవాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మేయర్ పాపాలాల్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అనురాగ్ జయంతి, అటవీశాఖ అధికారి ప్రవీణ, అసిస్టెంట్ మున్సిపల్ కమినర్ మల్లేశ్వరి, కార్పొరేటర్ కొనకంచి సరళ, నాయకులు ప్రసాద్, అటవీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాష్ట్రలో భారీగా వర్షాలు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి పుష్కలంగా నీరు

నిజామాబాద్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): శ్రీరాంసాగర్‌పై ఆధారపడిన రైతులకు ఎండాకాలం పంటలకు ఎత్తిపోతల అవసరం లేకుండానే సరిపడా నీరు నిల్వచేరింది. ఎస్సారెస్పీ లో ఆశించిన స్థాయిలో నీరు లేకుంటే శ్రీరాం సాగర్‌కు పునరుజ్జీవనం పథకం ద్వారా వరద కాలువ నుంచి రివర్స్ పంపింగ్‌తో నీటిని తరలించాలని భావించారు. ఈ మేరకు నిర్మాణం కూడా దాదాపు పూర్తయింది. ప్రస్తుతం వరద కాలువలో ఒక టీఎంసీ నీరు నిల్వ ఉంటుంది. అయితే వరణుడు కరుణించ డంతో వరదాయినీ నిండడంతో ఎండాకాలం పంటకు కూడా నీటి కొరత లేకుండా పోయింది. ఆగస్టులోనే ప్రాజెక్ట్‌లోకి నీరు చేరడంతో రైతుల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 90.313 టీఎంసీలు కాగా శుక్రవారం సాయంత్రం వరకు నీటి మట్టం 80.313 టీఎంసీలకు చేరుకుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌పై ఆధారపడి ఎల్ఎండీ ఎగువన ప్రాంతాల్లో ఐదులక్షల ఎకరాల ఆయకట్టు ఉంటుంది. ప్రాజెక్ట్‌పై ఆధారపడిన ఆదిలాబాద్, నిజామాబాద్‌లతో పాటు జగిత్యాల, పెద్దపెల్లి, కరీంనగర్ జిల్లా రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి పుష్కలంగా నీరువచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో గతంలో లేని విధంగా ప్రాజెక్ట్‌లోకి పెద్ద ఎత్తున వరదనీరు వచ్చింది. మొన్నటి వరకు ప్రాజెక్ట్ లోకి కేవలం 30.15 టీఎంసీలు నీరు ఉండగా పదిరోజుల వ్యవధిలోనే ప్రాజెక్ట్ నీటిమట్టం భారీగా పెరిగింది. మహారాష్ట్రలో భారీగా వర్షాలు కురవడంతో పాటు ప్రాజెక్ట్ ఆయకట్టు చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ప్రాజెక్ట్‌లోకి పెద్ద ఎత్తున నీరు వచ్చింది.వరణుడు కరుణించడంతో ఎస్సారెస్పీ జలకళను సంతరించుకుంది. గత ఏడాది కంటే ముందుగానే ప్రాజెక్ట్‌లోకి భారీగా నీరు వచ్చి చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కింద ఎగువ ప్రాంతా ల్లో దాదాపు ఐదు లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా ప్ర స్తుత నీటిమట్టం 80 టీఎంసీలకు చేరుకుంది. దీంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కింద ఆయకట్టుకు ఎండాకాలం పంటలకు కూడా సాగునీటి బెంగ తీరింది.

కాంగ్రెస్‌ను అభినందించాల్సింది పోయి విమర్శలా?

ఆస్పత్రుల్లో అసలు సమస్యలను గాలికి వదిలారు: డిసిసి నేత

కరీంనగర్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): ఆస్పత్రులను పరిశీలించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్న కాంగ్రెస్‌ను అభినందించాల్సింది పోయి కొందరు నేతలు అదేపనిగా విమర్శలతో ఎదురుదాడి చేయడం దారుణమని కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మండిపడ్డారు.కరోనా మరణాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహించాలని అన్నారు. పేదలకు సరైన వైద్యం అందడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. కోవిడ్ రోదులకు అందుతున్న చికిత్స, ఇతర రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై సిఎల్పీ భట్టి విక్రమార్క తదితరులు జిల్లాలో పర్యటించి అధికారులతో మాట్లాడారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలంటే కేసీఆర్‌కు లెక్కలేదని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కరోనా టెస్టులు చేసే పరికరాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనాతో దళిత పోలీసు అధికారి జగిత్యాల ఎఎస్పీ దక్షిణమూర్తి చనిపోయినా కేసీఆర్ మనసు కరుగడం లేదని విమర్శించారు. జిల్లాల్లో నమోదవుతున్న కేసులకు, ప్రభుత్వం విడుదల చేస్తున్న కోవిడ్ బులిటెన్‌కు పొంతన ఉండడం లేదని అన్నారు. ఆసుపత్రుల్లో కనీసం సిబ్బంది కూడా లేరని, డాక్టర్లు లేరని, బెడ్స్ లేవని, 180 పడకలు కలిగిన జిల్లా ఆసుపత్రిల్లో సిబ్బంది చాలా తక్కువగా ఉన్నారని అన్నారు. కరీంనగర్‌లో ఆరువేల మంది కరోనా పేషెంట్లు ఇంట్లోనే ఉంటున్నారని, వారి ద్వారా ఇతర కుటుంబ సభ్యులకు కూడా వైరస్ వ్యాప్తి చెందుతోందని అన్నారు. కరీంనగర్ ప్రభుత్వాసుపత్రిలో తొమ్మిది నెలలుగా కనీసం సీటీస్కాన్ కూడా పనిచేయడం లేదని అన్నారు. పేదల ఆసుపత్రికి కేటాయించేందుకు కోటి రూపాయలు ఈ ప్రభుత్వం వద్ద లేవా అని ప్రశ్నించారు. కరోనా వైరస్ పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ప్రజల ఆరోగ్యాలను గాలికి వదిలివేసిందని విమర్శించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో దోపిడీ జరుగుతున్నా ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి పట్టించుకోవడం లేదన్నారు. ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఆక్సిజన్, వెంటిలేటర్లు అందుబాటులో పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ విమర్శలను సానుకూలంగా తీసుకుని ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు పెంచాలని అన్నారు.

దుబ్బాక నియోజకవర్గం పరిధిలో రెడీగా ఇళ్లు

డబుల్ ఇళ్ల నిర్మాణం దాదాపు పూర్తి

అధికారులతో సమీక్షలో మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని 25 గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం దాదాపుగా పూర్తయిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు తెలిపారు. నిర్మాణం పూర్‌ఖైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు అందజేయాలని అధికారులకు సూచించారు. అత్యంత పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు ఉండాలన్నారు. ప్రతి సైట్‌లోనూ విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే ప్రతి సైట్‌లో హరిత హారంలో భాగంగా మొక్కలు నాటాలని సూచించారు. దుబ్బాక నియోజవర్గ స్థాయిలో రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణ పురోగతి, కేటాయింపు, ఇంజనీరింగ్, విద్యుత్, మిషన్ భగీరథ, రెవెన్యూ, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారులతో మంత్రి హరీష్ రావు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకట్రామ రెడ్డి పాల్గొన్నారు. దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి దగ్గరుండి ఇళ్ల నిర్మాణాలు జరిపించారని అన్నారు. దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో డంప్ యార్డులు, గ్రేవ్ యార్డుల నిర్మాణాలు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామరెడ్డితో కలిసి దుబ్బాక పరిధిలోని పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని చేగుంట మండలంలోని అన్నీ గ్రామాల్లో గ్రేవ్ యార్డులు నిర్మాణం, డంప్ యార్డుల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. సత్వరమే వాటిని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. చేగుంటలో డంప్‌యార్డు నిర్మాణాలు పూర్తి ఎర్రలు వేసి కంపోస్ట్ తయారీకి సిద్ధం చేసిన ఎంపీడీఓను మంత్రి హరీశ్‌రావు అభినందించారు. అలాగే నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లో వోల్టేజీ లేకుండా చూడాలని, అవసరమైతే కొత్తగా, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు ఇస్తే నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా పనులు ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేగవంతం చేసేందుకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

తల్లీకూతరు ఆత్మహత్య

గుంటూరు,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. శనివారం ఓ తల్లి, తన కూతురుతో కలిసి అపార్టుమెంట్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. వివరాలు.. గుంటూరు లక్ష్మీపురంలోని ఓ అపార్టుమెంట్‌లో నివసిస్తున్న వివాహిత శనివారం తన కూతురుతో సహా భవనంపై నుంచి కిందికి దూకింది. దీంతో తల్లి, కూతురు అక్కడిక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన తల్లి మనోజ్ఞ, కూతురు తులసిగా గుర్తించారు. ఇక తల్లి, బిడ్డ అనుకోకుండా భవనంపై నుంచి జారిపడ్డారా? ఆత్మహత్య చేసుకున్నారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి కేటాయింపు

వేములవాడ, ఆగష్టు 29 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ రూరల్ మండలం రుద్రవరం గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం రెవెన్యూ శాఖ ఒక ఎకరం ప్రభుత్వ స్థలాన్ని డిఈ , ఆపరేషన్ టిఎస్ ఎన్పి డిసీ ఎల్ , కరీంనగర్ వారికి స్థలాన్ని కేటాయించడం జరిగింది . ఇట్టి కేటాయింపు పత్రాన్ని మండల గిర్దావర్ సతీష్ , మండల సర్వేయర్ విజేందర్ రెడ్డి మరియు వీఆర్వో చంద్రమోహన్ లు శనివారం గ్రామ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి మరియు ఎంపిటిసి గాలిపెల్లి సువర్ణ స్వామిలకు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాకల రవి , సెస్ డైరెక్టర్ జడల శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ ఊరడి ప్రవీణ్ , ఉప సర్పంచ్ తాడెం శ్రీనివాస్ మరియు వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

వేములవాడలో కరోనా విజృంభణ..

-ఒక్కరోజులోనే 42 కేసులు నమోదు...

వేములవాడ, ఆగష్టు 29 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ లో రోజురోజుకు కరోనా విజృంభిస్తుంది. శనివారం ఒక్క రోజు నే 42 కేసులు నమోదైనట్టు మండల వైద్యాధికారి మహేష్ రావు తెలిపారు

రాపిడ్ టెస్ట్ ద్వారా 38, ఆర్ టి పి సి ఆర్ ద్వారా 4 మొత్తం 42 కరోన పాజిటివ్ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.

వివరాలు ఇలా ఉన్నాయి...

కుమ్మరి వీధి లో ముగ్గురికి,సాయినగర్ లో, గాంధీనగర్ లో నలుగురికి, కోరుట్ల బస్టాండ్ లో నలుగురికి, మార్కెట్ ఏరియా లో ఐదుగురికి, భగవంత రావు నగర్ లో ఇద్దరికీ, రాజీవ్ నగర్ లో ఇద్దరికీ, వాసవి నగర్ లో ఒక్కరికి, విశ్వ

నటుడు చాడ్విక్ బోస్‌మెన్ కన్నుమూత

విషాదంలో హాలీవుడ్ పరిశ్రమ

కమలాహారిస్ సహా పలువురు ప్రముఖుల సంతాపం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 29(ఆర్ఎన్ఎ): హాలీవుడ్ నటుడు చాడ్విక్ బోస్‌మెన్ శనివారం కన్నుమూశారు. ఈయన వయసు 43 ఏళ్లు. గత నాలుగేళ్లుగా పెద్ద ప్రేగు క్యాన్సర్స్‌తో ఆయన బాధపడుతున్నారు. కెప్టెన్ అమెరికా సివిల్‌వార్ చిత్రంలో చాడ్విక్ బ్లాక్ పాంథర్ పాత్రను పోషించి అభిమానులను ఆకట్టుకున్నారు. ఇదే పాత్రను చాడ్విక్ ఎవెంజర్స్ ది ఎండ్‌గేమ్‌లోనూ పోషించారు. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన స్పైక్ లీ డా 5 బ్లడ్స్ చాడ్విక్ చివరి చిత్రం. 2016 నుండి ఈయన క్యాన్సర్ ట్రీట్‌మెంట్ తీసుకుంటూనే సినిమాల్లో నటించారు. నల్లజాతీయుడైన తొలి సూపర్‌హీరోగా చాడ్విక్‌ను ప్రేక్షకులు అభిమానిస్తుంటారు. చాడ్విక్ మృతికి యావత్ సినీ ప్రపంచం నివాళులు అర్పిస్తోంది. బ్లాక్ పాంథర్ నటుడు చాడ్విక్ బోస్మాన్ 43 ఏళ్ల వయస్సులో పెద్ద ప్రేగు క్యాన్సర్‌తో కన్నుమూయడం అందరినీ కలచివేసింది. ఈ విషయాన్ని ఆయన కుటుంబం ఓ ప్రకటనలో తెలిపింది. 2016 నుండి స్టేజ్ త్రీ క్యాన్సర్‌తో బాధపడుతున్న చాడ్విక్ అతను తన ఇంట్లోనే, అతని భార్య,కుటుంబ సభ్యులతో కలిసి ఉండగా మరణించాడు. అతని మృతికి హాలీవుడ్ పరిశ్రమ ఘన నివాళులు అర్పించింది. 2016లో రిలీజ్ అయిన కెప్టెన్ అమెరికా సివిల్ వార్‌లో మార్వెల్ సూపర్ హీరో బ్లాక్ పాంథర్ గా కనిపించిన తరువాత బోస్మాన్ పాపులారిటీ పొందాడు. కెప్టెన్ సినిమాలోని పాత్రనే అవెంజర్స్ .. ఇన్ఫినిటీ వార్ మరియు ఎవెంజర్స్. ఎండ్‌గేమ్ లో కూడా పోషించాడు. ఈ ఏడాది ప్రారంభంలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన దర్శకుడు స్పైక్ లీ డా 5 బ్లడ్స్‌లో అతని చివరి సినిమా అని చెప్పాలి. కెరీర్ ప్రారంభంలో, బోస్మాన్ 42, 'గెట్ ఆన్ అప్ చిత్రాలలో కనిపించారు. ఆయన బ్లాక్ పాంథర్ సినిమా సీక్వెల్ కోసం సన్నద్ధమ వుతున్నాడు. అయితే ఇలా హఠాన్మరణం చెందడం అందరిని ఎంతో కలిచి వేస్తుంది. లెక్కలేనన్ని శస్త్రచికిత్సలు , కీమోథెరపీ సమయంలో చాడ్విక్ చిత్ర షూటింగ్‌లో పాల్గొన్నాడు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కుటుంబం ఓ ప్రకటనలో తెలిపింది. అయితే కోవిడ్ కాలంలో తన ఇన్‌స్టాగ్రామ్‌లో చాడ్విక్ ఓ వీడియో షేర్ చేయగా అందులో చాలా బలహీనంగా కనిపించారు. ఇది చూసి చాలా మంది అభిమానులు కూడా సోషల్ మీడియాలో తమ ఆందోళనను వ్యక్తం చేశారు. వీధుల్లో కర్ర సహాయంతో చాడ్విక్ నడుస్తున్న చిత్రాలు ఇంటర్నెట్‌లో ఎక్కువగా వైరల్ కావడంతో అభిమానులు మరింత ఆందోళన చెందారు. బోస్మాన్ దక్షిణ కరోలినాలోని అండర్సన్‌లో పుట్టి పెరిగాడు. 2013లో లెజండరీ బేస్ బాల్ ఆటగాడు జాకీ రాబిన్సన్ కథతో వచ్చిన స్పోర్ట్స్ డ్రామా '42' తో సినిమాల్లో వచ్చాడు. 2016లో వచ్చిన కెప్టెన్ అమెరికా: సివిల్ వార్‌లో మార్వెల్ సూపర్ హీరో బ్లాక్ పాంథర్‌గా కనిపించి అంనతరం బోస్‌మెన్ అతని ఇంటి పేరుగా మారింది. ఆ తర్వాత 2018లో వచ్చిన బ్లాక్ పాంథర్ సినిమా ప్రపంచ వ్యాప్తంగా 1.3 బిలియన్ల డాలర్లకు పైగా వసూలు చేసింది. ఈ ఏడాది ప్రారంభంలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన డా 5 బ్లడ్స్‌లో చాడ్విక్ చివరి సారిగా కనిపి ంచారు. బోస్మాన్ చివరి సారిగా ఆగస్టు 12న ట్వీట్ చేశాడు. డెమొక్రాటిక్ వైస్ ప్రెసిడెంట్ నామినీ కమలా హారిస్ నామినేషన్‌ను అభినందిస్తూ ఈ ట్వీట్ చేశాడు.

కమలాహారిస్ సంతాపం

హాలీవుడ్ నటుడు చాడ్విక్ బోస్మ్యాన్ అకాలమరణం సినీలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. అతని మరణం తీరని లోటంటూ పలువురు హాలీవుడ్ ప్రముఖులు, ఇతరులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా అమెరికా ఉపాధ్యక్ష పదవికి పోటీలో ఉన్న డొమొక్రాట్ అభ్యర్థి కమలా హారిస్ కూడా విచారం ప్రకటించారు. తెలివైన వాడు, మంచివాడు, తన స్నేహితుడు ఇంత చిన్న వయసులో ఈ లోకాన్ని వీడాడంటూ ట్వీట్ చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. ముఖ్యంగా అమెరికా వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా కమలాను జో బైడెన్ ప్రతిపాదించిన అనంతరం కమలాతో కలిసి ఉన్న ఫోటోను ట్విటర్‌లో షేర్ చేశారు. అదే అతని ఆఖరి ట్వీట్ కావడం విషాదం. దీంతో కమలా హారిస్ చాడ్విక్ మరణంపై విచారం వ్యక్తం చేశారు.

కరీంనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

అగ్నికి ఆహుతయిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు

కరీంనగర్,ఆగస్ట్ 29(నేటినిజం ప్రతినిధి): శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదాన్ని ఇంకా మరవక ముందే రాష్ట్రంలో మరో విద్యుత్ కార్యాలయంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వివరాలు.. కరీంనగర్‌లోని ఎన్‌పీడీసీఎల్ కార్యాలయం సమీపంలోని ఎలక్ట్రిసిటీ స్టోర్‌లో శనివారం భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. పదుల సంఖ్యలో ఉన్న కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదానికి కల కారణాలు స్పష్టంగా తెలియకపోయినప్పటికీ కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగినట్లు భావిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో అక్కడికి చేరుకొని ఉవ్వెత్తున ఎగిసిపడిన మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ శశాంక, సిపి కమలాసన్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదంపై ఆరా తీశారు. ఎలక్ట్రిసిటీ స్టోర్ రూమ్ ప్రక్కనే ఉన్న విద్యుత్ వైర్లు తగిలి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణకు ఆదేశించారు.

మందగించిన కాళోజీ వర్సిటీ పనులు

వరంగల్,ఆగస్ట్ 29(ఆర్ఎన్ఎ): వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ పరిపాలన భవనం పనులు చురుకుగా సాగుతున్నాయి. త్వరగా పనులను పూర్తి చేయించేలా చూస్తున్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు చకచకా పనులు సాగిస్తున్నారు. అయితే కరోనాతో కొంత ఇబ్బంది ఏర్పడింది. కూలీలు రాకపోవడంతో మందగించాయి. సెంట్రల్ జైలు ఆవరణలో ఐదెకరాల స్థలం కేటాయించగా గతేడాది విజయదశమి రోజు భూమిపూజతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం నూతన భవన నిర్మాణ పనులు పూర్తి దశకు చేరుకున్నాయి. ఇందులో వైస్ చాన్స్‌లర్, రిజిస్ట్రార్ రెక్టార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ఇతర విభాగాల కోసం వేర్వేరుగా బ్లాకులను ఏర్పాటు చేశారు. రానున్న మూడు నెలల కాలంలో నూతన భవనం ప్రారంభోత్సవం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రానున్న మూడు నెలల కాలంలో కాళోజీ అడ్మినిస్ట్రేటివ్ భవనం అధికారులు, ఉద్యోగులకు అందుబాటులో వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం కాళోజీ యూనివర్సిటీ పనులు కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని తాత్కాలిక భవనంలో నిర్వహిస్తున్నారు. స్వరాష్ట్రంలో వరంగల్‌కు నూతనంగా మంజూరైన కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీకి సొంత భవనం లేకపోవడంతో కేఎంసీ ఆవరణలో తాత్కాలికంగా భవనం ఏర్పాటు చేశారు. 2016 జూన్ నుంచి ఈ భవనంలోనే యూనివర్సిటీ పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాళోజీ యూనివర్సిటీకి సొంత భవనం కోసం 2017 ఆగస్టులో గజ్వేల్‌లో జరిగిన సమావేశంలో ప్రధాని మోదీ అక్కడే శంకుస్థాపన చేశారు. దీంతో కాళోజీ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ భవనం కోసం రూ.24 కోట్ల వరకు యూనివర్సిటీ నిధులను కేటాయించారు.

-త్వరగా పూర్తయ్యేలా చర్యలు

జిల్లా అభివృద్ధికి మరిన్ని కేంద్ర నిధులు రాబట్టాలి : మంత్రి ఎర్రబెల్లి

జనగామ, ఆగష్టు 29 : కేంద్ర నిధులు మరిన్నిరాబట్టడం ద్వారా జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంపీలు, కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులకు సూచించారు. జనగామ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జనగామ జిల్లా కలెక్టరేట్ లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర పథకాల్లో మనం ముఖ్యంగా ఈజిఎన్ పథకాన్ని ఎక్కువగా వాడుకుంటున్నామన్నారు. ఈ పథకంలో నిర్ణీత టార్గెట్లను పూర్తి చేసుకున్నామన్నారు. మరిన్ని నిధుల కోసం ఇప్పటికే కేంద్రాన్ని కోరామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి మిగతా అన్ని కేంద్ర పథకాల్లోనూ ఉండాలన్నారు.

ఆయా నిధులు రాబట్టడానికి జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)కి చైర్మన్‌గా ఉన్న ఈ జిల్లా పరిధిలోని ఎంపీ, కో చైర్మన్‌గా ఉన్న రాజ్యసభ సభ్యులు, సభ్య కార్యదర్శిగా ఉన్న కలెక్టర్ సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఆ దిశగా ఈ దిశ నడవాలని అన్నారు. రాష్ట్రం నుంచి వచ్చే నిధులు, పథకాలకు తోడు కేంద్ర ప్రభుత్వానివి తోడైతే మరింత అభివృద్ధిని సాధించడానికి వీలవుతుందని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, ఎంపీలు పసునూరి దయాకర్, బండ ప్రకాశ్, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, జిల్లా కలెక్టర్ నిఖిల, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యాదాద్రి విమాన గోపురానికి బంగారు పూత

-60కిలోల ముడి బంగారం అవసరం అవుతుందన్న ఇవో

యాదాద్రి,ఆగస్ట్ 29(ఆర్ఎన్ఎ): యాదాద్రి ప్రధాన ఆలయ విమాన గోపురం బంగారు శోభను సంతరించుకోనుంది. తిరుమల తరహాలో గోపురానికి బంగారు తాపడం చేయనున్నారు. ఇప్పటికే ఆలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. బంగారం తాపడంతో ఆలయ గోపురం మెరవనుంది. ఈ మేరకు దేవస్థాన ఈవో గీతారెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. భక్తులు ధనం, ముడి బంగారం రూపేణా విరాళాలు అందించాలని కోరారు. యాదాద్రీశుడి విమాన గోపురానికి 60కిలోల ముడి బంగారం అవసరమవుత ందని, సుమారు రూ.40కోట్ల వ్యయంతో బంగారు తాపడం పనుల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. విమాన గోపురానికి 32 పొరల వెండిని అమర్చుతా మని, దానిపై బంగారు తాపడం చేస్తామని పేర్కొన్నారు. కాగా, నృసింహుడి సన్నిధిలో వచ్చే నెల 10వ తేదీ నుంచి మూడు రోజుల పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఈవో గీతారెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా రూపొందుతున్న యాదాద్రి క్షేత్రంలో పనులు చురుకుగా సాగుతున్నాయి. నిర్మాన పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రముఖుల విడిది కోసం చేపట్టిన ప్రెసిడెన్షియల్ సూట్స్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. రాష్ట్రపతి, ప్రధాని, సీఎంల తోపాటు దేశ, విదేశీ ప్రముఖుల విడిది కోసం యాదాద్రి కొండకు ఉత్తర దిశగా 13 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 15 విల్లాలను నిర్మిస్తున్నారు. రూ.105 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అతిథి గృహాలకు సంబంధించి సివిల్ పనులు పూర్తయ్యాయి. విద్యుదీకరణ, ఫాల్ సీలింగ్, పెయింటింగ్ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఆర్‌సీసీ రక్షణ గోడలు, ల్యాండ్ స్కేప్ గా÷-డర్గ÷న్లు, అప్రోచ్ రోడ్డు వంటి పనులు చేపట్టాల్సి ఉంది. అలాగే, ఇంటీరి యర్ డెకరేషన్ కోసం ఫర్నిచర్ సమకూ ర్చనున్నారు. వీటిలో ప్రధాన విల్లాను రాష్ట్రపతికి ఆతిథ్యం ఇచ్చే స్థాయిలో 15 వేల చదరపు అడుగుల్లో నిర్మిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో మూడు, మొదటి అంతస్తులో మూడు పడక గదుల తోపాటు విశాలమైన డైనింగ్‌హాల్, సమావేశ మందిరం వంటి సౌకర్యాలు ఉండేలా తీర్చిదిద్దుతున్నారు. మిగతా 14విల్లాలను 7,500 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మిస్తున్నారు. ప్రధానాలయంలో స్వామి వారి ఉద్ఘాటన నాటికి ఈ విల్లాలను పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చే దిశగా పనులు వేగవంతం చేశారు.

వికలాంగ విద్యార్థికి కవిత అపన్నహస్తం

ట్రై వీలర్ వాహనం అప్పగింత

జగిత్యాల,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): రోడ్డు ప్రమాదంలో గాయపడి నడవలేని స్థితికి చేరిన జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన యువకుడు వినయ్‌కి మాజీ ఎంపీ కవిత ఆపన్న హస్తం అందించారు. వినయ్ దినావస్థపై ఇటీవల ఓ పత్రికలో వచ్చిన కథనానికి చలించిన ఆమె అతడితో నేరుగా మాట్లాడి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో కోరుట్ల ఎమ్మెల్యే విద్యా సాగర్‌రావుతో కలిసి వినయ్‌కు మూడు చక్రాల స్కూటీని అందించి అతడి తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కోరుట్ల పట్టణానికి చెందిన బోగ వినయ్ 2014లో హైదరాబాద్లో ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. స్వగ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెన్నెముకకు తీవ్ర గాయాల య్యాయి. హైదరాబాద్లో శస్త్రచికిత్స చేయిం చగా రూ.18 లక్షల వరకు ఖర్చుయయ్యాయి. అయినా పరిస్థితి మెరుగుపడ కపోవడంతో ఆరేండ్లుగా వీల్‌చైర్‌కే పరిమితమవడంతో తల్లిదండ్రులు తీవ్రంగా మనోవేదనలో ఉన్నారు. వినయ్ పరిస్థితిని గమనించి సాయం అందించిన మాజీ ఎంపీ కవితకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ విద్యావిధానంతో జ్ఞాన భండాగారంగా దేశం

ఐదు స్తంభాలపై ఆధారపడిన కొత్త విద్యావిధానం

శిక్షా సంవాద్ వీడియో కాన్ఫరెన్స్‌లో రమేశ్ పోఖ్రియాల్

చండీగఢ్,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) అమలుతో భారత దేశం ప్రపంచ జ్ఞాన భాండాగారంగా మారబోతోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ రమేశ్ పోఖ్రియాల్ నిషాంక్ చెప్పారు. ఈ విద్యా విధానం ఐదు స్తంభాలపై ఆధారపడి ఉందని తెలిపారు. ఈ స్తంభాల ధ్యేయం సుస్థిర అభివృద్ధి అని, ఈ స్తంభాలు... ప్రవేశం, సమానత్వం, నాణ్యత, అందుబా టులో ఉండటం, జవాబుదారీతనం అని చెప్పారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ), 2020పై జాతీయ స్థాయిలో జరిగిన 'శిక్షా సంవాద్' వీడియో కాన్ఫరెన్స్‌లో రమేశ్ మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఎడ్యుకేషన్ ప్రమోషన్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఈపీఎస్ఐ), పంజాబ్‌కు చెందిన జాయింట్ అసోసియేషన్ ఆఫ్ కాలేజెస్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి విశ్వవిద్యాలయాల ఉప కులపతులు, ప్రముఖ విద్యావేత్తలు, బోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. భారత దేశాన్ని ప్రపంచ జ్ఞాన భాండాగారంగా తీర్చిదిద్దే దార్శనికత గురించి లోతైన విశ్లేషణ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రమేశ్ పోఖ్రియాల్ మాట్లాడుతూ, ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్మెంట్ రేటు (జీఈఆర్) ను మెరుగు పరచడమే లక్ష్యంగా నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. 2035 నాటికి జీఈఆర్ 50 శాతం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించడం కోసం ఉన్నత విద్యా సంస్థల్లో కొత్తగా 3.5 కోట్ల సీట్లను చేర్చాలని నిర్ణయించినట్లు చెప్పారు. . ఎన్ఈపీ, 2020కి మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ప్రశంసలు అందుతున్నాయన్నారు. ఇప్పటికే మూడు దేశాలు దీనికి సంబంధించిన వివరాలను కోరాయని, ఆయా దేశాల్లో కూడా ఇటువంటి విధానాన్ని రూపొందించి, అమలు చేయడానికి పరిశీలిస్తున్నాయని చెప్పారు. స్జబెక్టులను ఎంపిక చేసుకోవడం, చదువును ఏ దశలోనైనా మానుకోవడం లేదా కొనసాగించడం వంటి విషయాల్లో విద్యార్థులకు చక్కని స్వేచ్ఛ ఈ కొత్త విధానం వల్ల లభిస్తుందని చెప్పారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చదువు ఒక ఏడాది పూర్తయిన తర్వాత సర్టిఫికేట్, రెండేళ్ళు పూర్తయిన అనంతరం డిఎ÷-లొమా, మూడేళ్లు పూర్తయితే డిగ్రీ పొందవచ్చునన్నారు.

మోసం కేసులో రియల్టర్ల అరెస్ట్

హైదరాబాద్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): క్యాష్ కస్టోడియన్లను నమ్మించి రూ.1.23 కోట్లతో పరారైన కేసులో ప్రధాన సూత్రదారులైన రియల్టర్లు వరంగల్‌కు చెందిన చిట్టిరెడ్డి విజయ్‌కుమార్, అశోక్‌ను హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని సెక్యూర్ వాల్యూ ఇండియా లిమిటెడ్‌లో క్యాష్ కస్టోడియన్లు రాజశేఖర్ రెడ్డి, రామ భరత్ ఏటీఎంలలో డబ్బు డిపాజిట్ చేయకుండా ఎత్తుకెళ్లారని నిర్వాహకులు గతనెల సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరిద్దరిని పోలీసులు గతంలోనే అరెస్టు చేశారు. రూ. కోటి తమకు తెచ్చిస్తే దుబాయ్‌కి ఫైనాన్షర్ల ద్వారా రెట్టింపు డబ్బు ఇప్పిస్తామని రాజశేఖర్ రెడ్డి, భరత్‌లను చిట్టిరెడ్డి, అశోక్‌లు నమ్మించారని, దీంతో వారు డబ్బును ఏటీఎంలలో డిపాజిజ్ చేయకుండా ఎత్తుకెళ్లారని పోలీసులు తెలిపారు.

ఉగ్రవాది హఫీజ్ అనుచరులకు జైలు

లాహోర్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): : ఉగ్రవాదులకు నిధులు అందించారన్న అభియోగంపై 2008 నాటి ముంబై ఉగ్రదాడి సూత్రధారి హఫీజ్ సయీద్‌కు చెందిన ముగ్గురు అనుచరులకు పాకిస్థాన్ లోని లాహోర్ ఉగ్రవాద వ్యతిరేక శిక్ష విధించింది. నిందితుల్లో ఇద్దరు జాఫర్ ఇక్బాల్, హఫీజ్ అబ్దస్ సలామ్ బిన్ అహ్మద్‌లకు 16.5 ఏండ్ల జైలుశిక్ష విధిస్తూ న్యాయస్థానం శుక్రవారం తీర్పు చెప్పింది. ఒక్కొక్కరికి రూ.1.50 లక్షల జరిమానా కూడా విధించింది. మరో ముద్దాయి, సయీద్ బావమరిది హఫీజ్ అబ్దుల్ రెహ్మాన్ మక్కీకి ఏడాదిన్నర జైలుశిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. ఉగ్రవాదులకు నిధులు అందించిన మరో కేసులో జాఫర్ ఇక్బాల్, హఫీజ్ అబ్దస్ సలామ్ బిన్ అహ్మద్ రెండు వారాల క్రితమే బెయిల్‌పై విడుదలయ్యారు. వీరంతా జమాత్ ఉద్ దవా (జేయూడీ)కి చెందిన సీనియర్ నేతలు.

దళిత యువకుడు శిరో ముండనం కేసు

సిసి టివి ఫుటేజి ఆధారంగా వివరాలు సేకరణ

విశాఖ సీపీ మనీష్ కుమార్ సిన్హా

విశాఖపట్నం,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): దళిత యువకుడు శిరో ముండనం కేసులో మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని విశాఖ సీపీ మనీష్ కుమార్ సిన్హా తెలిపారు. ఈ కేసులో నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. విశాఖ సీపీ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బిగ్‌బాస్ కంటెస్టెంట్ నూతన్ నాయుడు భార్య మధుప్రియతో పాటు ఏడుగురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని తెలిపారు. ఇందుకు సంబంధించి సీసీ ఫుటేజ్‌ను కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బాధితుడిని కర్రలు, రాడ్లతో కొట్టినట్లు వీడియోలో ఉందనానరు. అయితే అందులో కొన్ని దృశ్యాలు తొలగించినట్లు కనిపిస్తోందని.. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. ఇక దళిత యువకుడు శ్రీకాంత్‌కు శిరో ముండనం చేసిన కేసులో నూతన్ నాయుడు భార్య ప్రధాన నిందితురాలుగా ఉన్నారు. అలాగే వారి ఇంట్లో పనిచేసే వారిపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. విశాఖ నగర శివారులో బిగ్‌బాస్ కంటెస్టెంట్, జనసేన నాయకుడు నూతన్ నాయుడు ఇంట్లో ఈ సంఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. చెప్పకుండా పని మానేశాడన్న కోపంతో శ్రీకాంత్ అనే యువకుడిపై ఈ దారుణానికి పాల్పడ్డారు. నిన్నమధ్యాహ్నం (శుక్రవారం) రెండు గంటల సమయంలో ఇంట్లో మొబైల్ ఫోన్ పోయిందని బాధితుడిని పిలిపించి నూతన్ నాయుడు కుటుంబ సభ్యులతో పాటు పలువురు దాడిచేసి కొట్టడమే కాకుండా జుట్టు తొలగించేశారు. దీంతో అతను తనకు జరిగిన అన్యాయంపై పెందుర్తి పోలీసులను ఆశ్రయించాడు. ఈ కేసులో ఎ1గా ఉన్న నూతన్ నాయుడు భార్య మధుప్రియతో పాటు ఇంట్లో సహాయకులుగా ఉన్న వరలక్ష్మీలు, ఇందిర, ఝాన్సీ, సౌజన్య, బాలు, రవిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

ఉత్తరాఖండ్ బిజిఎపి చీఫ్‌కు కరోనా

-హోం క్వారంటైన్‌కు వెళ్లానన్న బన్సీందర్ భగత్

డెహ్రాడూన్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడు బన్సీంధర్ భగత్ కరోనా మహమ్మారి బారినపడ్డారు. శనివారం ఉదయం ఆయనే స్వయంగా సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. తాను శుక్రవారం కరోనా నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నా. శనివారం ఉదయం ఆ పరీక్షల రిపోర్టులు వచ్చాయి. నాకు కరోనా పాజిటివ్‌గా తేలింది. ఇటీవల నాతో సన్నిహితంగా మెలిగిన పార్టీ కార్యకర్తలు, ఇతరులు ఎవరైనా వెంటనే కరోనా నిర్ధారణ పరీక్షలు చేయించుకోండి. పాజిటివ్ వస్తే సెల్ఫ్ ఐసోలేషన్‌లో ఉండండి. ప్రస్తుతం తాను హోంక్వారెంటైన్‌లోనే ఉన్నా. మీ అందరి ఆశీర్వాదంతో నేను త్వరలోనే కోలుకుంటానని ఆశిస్తున్నా అని బన్సీంధర్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కాగా, గత నెలలో ఉత్తరాఖండ్ పర్యాటకశాఖ మంత్రి సత్పాల్ మహరాజ్, ఆయన భార్య అమృతా రావత్, అతని కుటుంబసభ్యులు, సిబ్బంది కలిసి మొత్తం 21 మంది కరోనా మహమ్మారి బారినప డ్డారు. ఇక కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఉత్తరాఖండ్‌లో ఇప్పటివరకు 5,502 కరోనా కేసులు నమోదయ్యాయి. అందులో 239 మంది కరోనా బాధితులు ప్రాణాలు కోల్పోయారు.

రాష్ట్రంలో కొత్తగా 2,751 పాజిటివ్ కేసులు

గడిచిన 24 గంటల్లో కరోనాతో 9 మంది మృతి

హైదరాబాద్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కరోనావైరస్ విజృంభణ కొనసాగుతోంది. పాజిటివ్ కేసుల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో కొత్తగా 2,751 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య 1,20,116కు చేరాయి. గడిచిన 24 గంటల్లో కరోనాతో 9 మంది మరణించారు. దీంతో కరోనా మృతుల సంఖ్య 808కి చేరింది. తాజాగా 1675 మంది కోవిడ్ రోగులు కోలుకుని ఆస్పత్రుల నుంచి డిస్చార్చ్ అయ్యారు. ఇప్పటి వరకు మొత్తంగా 89,350 మంది డిస్చార్జ్ అయినట్లు తెలంగాణ ఆరోగ్య శాఖ శనివారం విడుదల చేసిన హెల్త్ బులెటిన్‌లో పేర్కొంది. ఇక దేశవ్యాప్తంగా కరోనా బాధితుల రికవరీ రేటు 76.49 శాతంగా ఉండగా.. తెలంగాణలో 74.3 శాతంగా ఉంది. కొత్తగా వచ్చిన కేసుల్లో అత్యధికంగా జీహెచ్ఎంసీలో 432 నమోదయ్యాయి. ఆ తర్వాత రంగారెడ్డిలో 185, మేడ్చల్ జిల్లాలో 128 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

బోసిపోయిన జాతీయ క్రీడా అవార్డుల పండగ

వర్చువల్‌గా నిర్వహించిన రాష్ట్రపతి

ఆయా ప్రాంతాల నుంచి ఏక కాలంలో కార్యక్రమం నిర్వహణ

అవార్డులు అందుకున్న పలువురు క్రీడాకారులు

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): జాతీయ క్రీడా అవార్డుల కార్యక్రమం బోసిపోయింది. కరోనా కారణంగా వర్చువల్‌గానే నిర్వహించారు. రాష్ట్రపతి కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానిన్న కరోనా వ్యాప్తి కారణంగా వర్చువల్ విధానంలో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నిర్వహించారు. మొత్తం 65 మంది అథ్లెట్లకు అవార్డులు ప్రటించారు. వర్చువల్ విధానంలో ఒకే సమయంలో దేశవ్యాప్తంగా బెంగళూరు, పుణె, సోనేపట్, చండీగఢ్, కోల్‌కతా, లక్నో, ఢిల్లీ, ముంబై, భోపాల్, హైదరాబాద్, ఈటానగర్‌లో ఒకేసారి జరిగింది. రాష్ట్రాలవారిగా రాష్ట్రపతి ఆయా క్రీడాకారుల పేర్లు పిలవగా వారంతా వేదికపైకి వచ్చి అవార్డులు అందుకున్నారు. ఐదుగురికి రాజీవ్ ఖేల్ రత్న ప్రకటించగా, 27 మందికి అర్జున అవార